ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -79 పేజీలు - 08 వెల - 06/- మంగళవారం1 జులై 2025



# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి

## అమెరికా సిలికాన్ వ్యాలీ లాగే మన క్వాంటమ్ వ్యాలీ

- ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలి
- వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే ప్రభుత్వ సర్వీసులు సేవలు
- గ్రీన్ ఎనర్జీలో ఏపీ చాలా బలంగా ఉంది
- ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా హైదరాబాద్
- ఏపి సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ,జూన్30రిపబ్లిక్ న్యూస్:** క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. 1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. మిగతాది 2లో...

## ఎపి బిజెపి అధ్యక్షుడిగా మాధవ్



**విజయవాడజూన్30రిపబ్లిక్ న్యూస్:** ఏపీ భాజపా అధ్యక్షుడి ఎంపిక కొలిక్కి వచ్చింది. అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన.. గతంలో శాసన మండలిలో భాజపా ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. మాధవ్.. భాజపా సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు. ఆయన తండ్రి రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు. అధ్యక్ష పదవికి మధ్యాహ్నం 2 గంటల తర్వాత మాధవ్ నామినేషన్ దాఖలు చేసారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం అధ్యక్ష ఎన్నిక నిర్వహించనున్నారు. కర్ణాటక ఎంపీ మోహన్ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. దీంతో ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా ప్రకటించనున్నారు. పార్టీలో సుదీర్ఘకాలం ఉన్న కారణంగా ఆయనకు అవకాశం దక్కింది.



2లో

## నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

- తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి

## 8రోజులు,5దేశాల్లో !

- జులై 2 నుంచి 9 వరకు ప్రధాని మోదీ 8 రోజుల విదేశీ పర్యటన
- ఘనా, ట్రినిడాడ్, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శించనున్న ప్రధాని
- బ్రెజిల్‌లో జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ
- గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం



2లో



## చెవిరెడ్డికి మూడు రోజుల కస్టడీ

- చెవిరెడ్డితో పాటు వెంకటేశ్ నాయుడు పోలీస్ కస్టడీ
- విచారణ కోసం జులై 1 నుంచి 3 వరకు కోర్టు అనుమతి
- ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలీసుల విచారణ
- ఇదే కేసులో చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణ

2లో

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

### పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి

- ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం



**న్యూఢిల్లీ,జూన్30రిపబ్లిక్ న్యూస్:**పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయ పడింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన మిగతాది 2లో...







- మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో చికిత్స

2లో

# యమ పాశం

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి

ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన దిగ్గజ కంపెనీల ప్రతినిధులు,
కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 1995 టెక్నాలజీ రివెల్యూషన్‌ను ఇండియా పొందింది.. దానిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం చంద్రబాబు.ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని చెప్పారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టిసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. 'నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగా... వారు ఓకే చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలని కూడా అడిగాం. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టం క్రియేట్ చేయాలి.

ఐటీని నేను 1983–84లోనే అప్లైడ్ చేశాను. లోకేష్ పుట్టిన సమయం అది. దానిలో భాగంగా నేను అమెరికా వెళ్లాను.... మైక్రోసాఫ్ట్‌తో పాటు అన్ని నగరాలు తిరిగి ప్రయత్నం చేశాను. బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. నేను అమెరికా నుంచి తిరిగి రాగానే అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యూకేషన్‌ను పెంచాను. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. మేము గర్వంగా చెబుతున్నాం మేము మీదేశానికి సేవ చేస్తున్నాం అంటూ
అమెరికన్ కాన్సులెట్ జనరల్‌తో చెప్పారు. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయాను. దీంతో ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు. అయితే వీరిద్దరూ సెల్ లేకుండా ఉండలేకపోతున్నారు' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర ఆదాయంలో 75 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది.. ఐటీ సెక్టార్ తో పాటు వేర్వేరు రంగాల్లో తెలుగు వారే కీలకంగా ఉన్నారని తెలిపారు. కేవలం ఈ 25 ఏళ్లలోనే ఈ మార్పులన్నీ వచ్చాయి.. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉండాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మానవాళి జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం మిళితం అయిపోయింది.. ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక సంస్కరణలు భారత ముఖ చిత్రాన్ని మార్చేశాయి.. అందులో నేను కూడా కీలక భాగస్వామిని కావటం నా అదృష్టం.. గతంలో లైటెనింగ్ కాల్ చేయాలన్నా 7 రోజులు పట్టేది.. అలాంటి సవాళ్లన్నీ దాటుకుని ఆధునిక సాంకేతిక యుగంలోకి అడుగుపెట్టాం.. ఇప్పుడు మొబైల్ ఫోన్ మన జీవితాల్లో ముఖ్యమైన భాగస్వామిగా మారిందన్నారు. యంగ్ ఇండియా మన దేశానికి ఉన్న అతిపెద్ద అడ్వాంటేజ్.. క్వాంటం వ్యాలీ డీప్ టెక్నాలజీ ఇప్పుడు సరికొత్త విప్లవం.. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఏరో స్పేస్






టెక్నాలజీలో చాలా అవకాశాలు ఉన్నాయి.. ఎలక్ట్రానిక్స్ రంగంలోనూ పుష్కలంగా ఉన్నాయి. డ్రోన్లు యుద్ధాలకు, పౌర సేవల కోసం ఉపయోగపడుతున్నాయి.. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం.. ఆగస్టు 15 నుంచి వంద శాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తామని తెలిపారు. 2026 జనవరి 1 నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్ పనిచేయటం ప్రారంభం అవుతుంది.. ఒక ఎకోసిస్టం కూడా ఏర్పాటు అవుతుంది. వంద యూజ్ కేసెస్ కూడా పరీక్షిస్తాం.. ఇతర దేశాలతో పోలిస్తే ఏఐ వినియోగం భారత్ లోనే ఎక్కువ ఉంటుంది.. డేటా లేక్ పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ÷ల్స్, క్లౌడ్ డేటా ద్వారా పాలన జరుగుతోంది.. రియల్ టైమ్ డేటా కూడా అందుబాటులోకి వచ్చింది. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా సమాచారం వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం.. 42 పారామీటర్ల

సమాచారాన్ని కూడా సేకరించి విశ్లేషించే అవకాశం ఉటుంది. సాయిల్ మాయిశ్చర్ లాంటి అంశాలను క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు.. ఈ రంగాల్లో స్టార్టప్ లు కూడా వస్తే విస్తృతమైన అవకాశాలు ఉంటాయి.. ఫార్మా రంగంలోనూ విశేషమైన పరిశోధనలు సాగించవచ్చు.. భారత్– యూఎస్ అతిపెద్ద ప్రజా స్వామ్యాలు సుదీర్ఘకాలం పాటు కలసి పనిచేస్తాయి.. సాఫ్ట్‌వేర్ లో భారత్ బలంగా ఉన్నా ఉత్పత్తుల విషయంలో చాలా బలహీనంగా ఉన్నాం.. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు.. ఈ రంగంలో ఓ ఎకో సిస్టంను తీర్చిదిద్దుదాం.. యుద్ధానికి మనుషుల్ని పంపించటం పాత విషయం అయిపోయిందన్నారు. ఇప్పుడు అంతా సాంకేతిక యుద్ధమే.. ఐక్య రాజ్య సమితి క్వాంటం కంప్యూటింగ్ సంవత్సరంగా ప్రకటించింది.. క్వాంటం శాటిలైట్ అందుబాటు లోకి వస్తే మనకు ఎంతో లబ్ది చేకూరుతుంది.. సాధారణ పౌరుడి వరకూ కంప్యూటర్ సాంకేతికతను తీసుకెళ్లేలా గతంలో ప్రయత్నాలు చేశాం.. అందుకే చాలా మంది ఐటీ నిపుణులు ఇక్కడి నుంచి తయారయ్యారు.. గతంలో ఐటీ మంత్రులు కేవలం గ్రాడ్యుయేట్లు మాత్రమే ఉండేవారు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా కార్నెగీ
మెలన్ యూనివర్సిటీలో చదివిన లోకేష్ ఉన్నారు.. ఆయనకు ఓ విజన్ ఇస్తున్నా క్వాంటం వ్యాలీ ద్వారా వాటిని సాధించాలి.. ఈ మూమెంటంలో అంతా భాగస్వాములు కావాలని అన్ని బహుళజాతి సంస్థలకూ

పిలుపును ఇస్తున్నానన్నారు. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాలని కోరుతున్నాను.. భారత్ లో ఉత్పత్తిని తయారు చేసి ఇక్కడి మార్కెట్ నే వాడుకోండి.. ఇన్నోవేషన్ కు ఆకాశమే హద్దు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్.. అమరావతితో పాటు ఐదు ప్రాంతాల్లో ఈ తరహా హబ్ లను ఏర్పాటు చేశాం.. వాటిని వినియోగించుకోవాలని పరిశ్రమలను, స్టార్టప్ లను కోరుతున్నా.. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ ను తయారు చేయాలని లక్ష్యం ఇచ్చాం.. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది.. నేను నిత్యవిద్యార్థిని.. భవిష్యత్ సాంకేతికతను పాలనలో ఎలా సమ్మిళితం చేయాలన్నదే నా లక్ష్యం.. కేంద్ర సహకారంతో అన్ని లక్ష్యాలనూ సాధిస్తామని తెలిపారు. అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నిర్వహించిన నేషనల్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తామన్నారు. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నామని చెప్పారు. అమరావతికి రావాలని స్టార్టప్ సంస్థలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ గురించి అందరికీ తెలుసని.. ఆయన ఎప్పుడూ సాంకేతికతకు పెద్దపీట వేస్తారని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌నకు వచ్చిన ఐటీ, ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

**సంగారెడ్డిజూన్30రిపబ్లిక్ న్యూస్:**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

**న్యూఢిల్లీ, జూన్30రిపబ్లిక్ న్యూస్:**కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ..జులై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది.

## బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయ పడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపా దనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యూనల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరే కమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

## 8రోజులు,5దేశాల్లో !

### జులై 2 నుంచి 9 వరకు ప్రధాని మోదీ 8 రోజుల విదేశీ పర్యటన

**జూన్30రిపబ్లిక్ న్యూస్:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జులై 2వ తేదీ నుంచి ఎనిమిది రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని మోదీ తన పర్యటనను జులై 2న ఆఫ్రికా దేశం ఘనాతో ప్రారంభిస్తారు. జులై 3 వరకు అక్కడే ఉంటారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. అనంతరం జులై 3, 4 తేదీల్లో కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

## చెవిరెడ్డికి మూడు రోజుల కస్టడీ

**జూన్30రిపబ్లిక్ న్యూస్:**

మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో మరింత లోతైన విచారణ కోసం ఆయన్ను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న ఆయన కుమారుడు మోహిత్ రెడ్డి దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.మద్యం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు మరో నిందితుడు వెంకటేశ్ నాయుడుని మూడు రోజుల పాటు విచారించేందుకు పోలీసులకు ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. జులై 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య వీరిని పోలీసులు ప్రశ్నించనున్నారు. ఇటీవల సిట్ అధికారులు వీరిద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జులై 1 వరకు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ముగియనుండటంతో పోలీసులు కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు అంగీకరించింది.మరోవైపు ఈ కేసులో 39వ నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. తండ్రికి పోలీస్ కస్టడీ ఖరారవడం, కుమారుడికి బెయిల్ నిరాకరణ కావడంతో ఈ కేసులో చెవిరెడ్డి కుటుంబానికి న్యాయస్థానంలో ఊరట లభించలేదు. సిట్ అధికారుల కస్టడీలో విచారణ పూర్తయితే ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.



## బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

**హైదరాబాద్,జూన్30రిపబ్లిక్ న్యూస్::**తెలంగాణ బీజేపీ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై బీజేపీలో కొనసాగలేనని స్పష్టం చేశారు.వివరాల్లోకి వెళితే, రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజాసింగ్ ఈ మధ్యాహ్నం తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తన అనుచరులను కొందరు నేతలు బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను కేంద్ర మంత్రి, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాజాసింగ్ పార్టీ అధిష్టానంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కేంద్రంలోని పెద్దలకు ఇష్టం లేదు. అందుకే ఇలాంటి పరిస్థితులు సృష్టిస్తున్నారు. అధ్యక్షుడిని ముందే నిర్ణయించుకుని, ఎన్నికల పేరుతో నాటకాలు ఆడుతున్నారు" అని ఆయన ఆరోపించారు. 2019 నుంచి పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డానని, పార్టీ కోసమే తాను ఉగ్రవాదులకు టార్గెట్ గా మారానని ఆవేదన వ్యక్తం చేశారు.

# కార్పొరేట్ ,ప్రైవేటు విద్యా వ్యాపారులతో కుమ్మక్కైన జిల్లా విద్యాశాఖ అధికారులు

**ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన విద్యాసంస్థలపై గుర్తింపు రద్దు చేయాలి - పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ**

**నంద్యాల జూన్ 30( రిపబ్లిక్ న్యూస్) :**

నంద్యాల జిల్లాలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ డిమాండ్ చేశారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలో పద్మావతి సర్కిల్ వద్దపి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహిద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) డిమాండ్ చేశారు.జిల్లాలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో




విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం,స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.అలాగే ప్రభుత నిబంధనలు మేరకు 25 శాతం ఉచిత విద్యను ప్రభుత్వం కేటాయించిన పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాల్సిన విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను భేఖాతారు చేస్తున్నారని ఆరోపించారు. గుర్తింపు పొందిన ప్రతి జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల రాయితీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉండడం వలన విద్యను అంగడి సరుకుగా మారుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి అక్రమ ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో అక్రమ ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో.పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్,నంద్యాల టౌన్ నాయకులు ధను,బాలు,వినయ్,కిరణ్,హరి,నవీన్,మజీద్, తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు చేసిన వినతి

**పాములపాడు జూన్ 30 రిపబ్లిక్ న్యూస్ :**



దివ్యాంగుల, వృద్ధుల కోసం ప్రత్యేక శిబిరాలు దివ్యాంగులు, వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు సాయపరికరాలు ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అదే విధంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీలకు ముఖ్యంగా వడ్డెర్లకు మరియు నంద్యాల జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలకు సహాయ సహకారాలు అందించాలని జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు విన్నపం చేశారు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ADIP పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారం, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో ఈ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు మెమొంటో , శాలువాతో నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి మేడం గారిని ఘనంగా సన్మానించారు

# రైతుల వద్ద విచ్చలవిడిగా వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తున్న నన్నూరు సచివాలయం సర్వేయర్లు

**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)**



నన్నూరు గ్రామంలో సచివాలయం సర్వేయర్లు సర్వే రిపోర్ట్ ఇవ్వాలంటే 2000 వేల నుండి10000 వేలవరకు ఇస్తేనే సర్వే రిపోర్టు రైతులకు ముడుతుంది డబ్బులు ఇయ్యలేని రైతులు కాళ్లు అరిగేలా సచివాలయం చుట్టూ తిరిగిన సర్వే రిపోర్ట్ పుట్టదు దీనిపై తక్షణమే తాసిల్దార్ స్పందించి నన్నూరు సచివాలయం సర్వేయర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు సర్వే రిపోర్టులు ఇవ్వాలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్ చేశారు ఈరోజు ఓర్వకల్ ఎమ్మార్వో ఆఫీస్ స్పందన కార్యక్రమంలో బాధిత రైతులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ సతీష్ ని కలవడం జరిగింది నన్నూరు సచివాలయం సర్వేర్లపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న కెవిపిఎస్ మండల నాయకులు రామకృష్ణ బాధిత రైతులు, మహేష్, మాసుం భాష, శేషన్న, మధుమోహన్, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్నూరు సచివాలయంలో పనిచేస్తున్న సర్వేయర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతుల సర్వే రిపోర్టులను ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బాధితులను సమీకరించి తాసిల్దార్ కార్యాలయం ముందు దీక్షలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నన్నూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# శాయి సెంటర్ అభివృద్ధిలో చంద్రశేఖర్ కృషి వెలకట్టి లేనిది

**కర్నూలు ప్రతినిధి జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**




స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు సెంటర్ అభివృద్ధికి ఇన్చార్జిగా చంద్రశేఖర్ చేసిన కృషి వెలకట్టలేని కర్నూలు, నంద్యాల జిల్లాల డిఎస్డివో లు భూపతిరావు,ఎం.ఎన్.వి రాజులు అన్నారు. సోమవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆవరణలో శాయి కర్నూలు సెంటర్ ఇన్చార్జి పదవీ విరమణ చేసిన చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రిటైర్మెంట్ అనంతరం చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతున్నామన్నారు. చంద్రశేఖర్ స్ఫూర్తిగా తీసుకొని రాబోయే ఇంచార్జ్ క్రీడాకారుల సంక్షేమానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం చంద్రశేఖర్ ను విశ్రాంత శాయి సెంటర్ ఇన్చార్జి దేవేందర్,క్రీడాకారులు తల్లిదండ్రులు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

# న్యాయం చేయాలని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం ముందు నిరసన



**కర్నూలు ప్రతినిధి జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**కర్నూలు మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం ముందు సమస్యలు పరిష్కరించాలని భాదితులు ఆందోళన చేశారు. కర్నూలు జిల్లా నందవరం మండలం హాలహర్వి గ్రామంలోని 85.83 ఎకరాల వక్ఫ్ భూమిని 2021వ సంవత్సరం లో వక్ఫ్ బోర్డ్ వారు నిర్వహించిన వేలంపాటలో 5,71000/-వేల రూపాయుల గుత్తకు యాపిలయ్య దక్కించుకున్నారు. వక్ఫ్ భూములకు ఇప్పటివరకు తనకు సాగుకు అనువైన ల్యాండ్ పొజిషన్ ఇచ్చి న్యాయం చేయకపోగా.. ఆయనకు దక్కిన వేలంపాటను విస్మరించి..02/07/2025వ తేదీన వక్ఫ్ బోర్డ్ వారి జిల్లా కార్యాలయం నందు యాపిలయ్య గత వేలంపాటలో దక్కించుకున్న హాలహర్వి గ్రామ వక్ఫ్ బోర్డు భూమిని మరల కొత్తగా వేలంపాట నిర్వహించుటకు జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ వారు విడుదల చేసిన వేలంపాట ప్రకటనను వెంటనే నిలుపుదల చేయాలని భాధితుడు తెలిపారు. ఇందుకు కారకులైన సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాని బాధితుడు డిమాండ్ చేశారు.

# సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు - ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు**

**కర్నూలు ప్రతినిధి జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**




ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని, ఒకవేళ జాప్యం జరుగుతుంటే దానికి కారణాలేంటో సంబంధిత అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు సంఘీభావం తెలిపిన ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్..!!

**..రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..!!**

**నంద్యాల జూన్ 30( రిపబ్లిక్ న్యూస్) :**

..రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించడం కొరకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ ఆదేశాల మేరకు నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులకు మద్దతు తెలిపిన ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు..

..రాష్ట్ర వ్యాప్తంగా 13,000 వేల మందికి పైగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని సమస్యలను పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీను అన్నారు..!!.. మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళితే ప్రజలు పడే ఇబ్బందులను ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుందని తక్షణమే ప్రభుత్వమే బాధ్యత వహించి,మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్ల సమస్యను పరిష్కరించాలని ఇండియన్ రిపోర్టర్స్ జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వాన్ని కోరారు..!! ..న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడు అండగా




నిలబడుతుందని ప్రజల కోసం ఇంత సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల సహృదయంతో వ్యవహరించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు..!!..రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారంలో భాగంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని,గ్రేడ్ల ప్రకారం అయితే 24 వేల రూపాయల వరకు వర్తించే అవకాశం ఉందని,పది సం"లు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని,చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని,హెల్త్ అలవెన్స్ లను పెంచాలని ప్రభుత్వాన్ని ఇండియన్ రిపోర్టర్స్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు..!!..మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఆయన విజ్ఞప్తి చేశారు..!!..ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ జాతీయ కార్యదర్శి జాషువా బాబు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు మరియు ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ సభ్యులు ముసుగు రాజు,పవన్ యాదవ్,గుండం గంగాధర్ రెడ్డి,జమాల్ బాషా పాల్గొన్నారు..!!

# ప్రభుత్వాసుపత్రిలో సమస్యలన్నీ త్వరగా పరిష్కరించాలి..

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**రోగులకు మెరుగైన వైద్యం అందాలి**

**విద్యుత్ సమస్య, ఫైర్ సమస్య లేకుండా చూసుకోవాలి**

**సీసీ కెమెరాలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి**

**హాస్పిటల్‌లోని భవనాలు లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలి**

**హాస్పిటల్ వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్**





**కర్నూలు ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ జూన్ 29)**

కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సోమవారం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యాధికారులు, సిబ్బందితో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో నిర్వహించిన అంశాల వారీగా చర్చించి వివరాలు అడిగారు. ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌తో పాటు అధికారులను ఆయన ఆదేశించారు. ఆసుపత్రిలో విద్యుత్ సమస్య ఎక్కడా ఉండకూడదని చెప్పారు. ఏఎంసీ, గైనిక్ ఓటీ, సూపర్ స్పెషాలిటీ ఓటీల్లో యూపిఎస్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలన్నీ సీఎంసీ కిందకి తీసుకురావాలన్నారు. ఈ విషయంలో తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని మంత్రి తెలిపారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని ఆదేశించారు. సెక్యూరిటీ విషయంలో రాజీపడొద్దన్నారు. పిజి హాస్టల్ వద్ద స్ట్రీట్ లైటింగ్, పెద్ద పెద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఐ హాస్పిటల్ లో ఫండ్స్ ఉన్నపటికీ పరికరాలు కొనుగోలు చేసేందుకు అనుమతులు కావాలని ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ మంత్రి దృష్టికి తీసుకొని రాగా.. జిల్లా కలెక్టర్ తో అనుమతులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక ఓల్డ్ సిటి వాసులకు ఎంతో ఉపయోగపడే గడియారం ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిన్నపిల్లల వైద్యుడితో పాటు గైనకాలజిస్టును గడియారం ఆస్పత్రికి కేటాయించాలని, ఇప్పటికిప్పుడు డిప్యుటేషన్‌పై అయినా అక్కడకు పంపాలని చెప్పారు. వైద్యులు అక్కడ అందుబాటులో ఉంటే ఆ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. గైనకాలజిస్ట్, చిన్నపిల్లల వైద్యుల నియామకానికి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. రోగులకు మందులు బయట కొనాలని పలువురు సిబ్బంది పంపుతున్నారని వస్తున్న ఫిర్యాదులపై మంత్రి సీరియస్ గా స్పందించారు. ఇలా ఎవరైనా చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. హాస్పిటల్‌లో రోగులు, సహాయకులకు మరుగుదొడ్ల ఇబ్బందులు ఉండకూడదని మంత్రి చెప్పారు. అన్ని మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. హాస్పిటల్‌లో ఉన్న జంగిల్ మొత్తం క్లీన్ చేయాలని ఆదేశించారు. టైం లైన్ పెట్టుకొని పని పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. హాస్పిటల్ హద్దులు సర్వేచేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో గ్రీనరీ పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. హాస్పిటల్‌లో అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేసుకునేందుకు నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ ప్రారంభించాలన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. సీటీ టెక్నిషియన్ కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఆయన చెప్పారు. హాస్పిటల్‌లో పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని చెప్పారు. వైద్యులు, రోగులు, ఉద్యోగులు, విద్యార్థుల వాహనాలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ ఉండాలన్నారు. ఇక హాస్పిటల్ లోని మొత్తం భవనాలను లీకేజీ ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా..వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, జి జి హెచ్ ఏఓ సింధు సుబ్రమణ్యం, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల బస్సులు కండీషన్‌లో ఉండాలి.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 29)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల బస్సులు కండీషన్‌లో ఉండాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ఎంవి రాజేందర్,ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో బస్సుల కండిషన్ ను పరిశీలించారు. డ్రైవర్లకు సిపిఆర్ గురించి, ప్రథమ చికిత్స గురించి తెలియజేశారు.పాఠశాల యాజమాన్యానికి సంబంధించిన బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన సీనియర్ డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బస్సుల కండిషన్, టైర్లు, హెడ్‌లైట్‌లు బాగుండాలని, అత్యవసర సమయంలో పిల్లలు దిగడానికి వీలుగా బస్సు ఫుట్‌బోర్డు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు, అగ్నిమాపక రక్షణ పరికరాలు




లేకపోతే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వ బోమని చెప్పారు. వాహనదారులు లైసెన్స్‌లు తప్పనిసరిగా పొందాలన్నారు. కర్నూలు నగరం కు చెందిన 40 స్కూల్ బస్సుల తనిఖీ చేసి, జి.ఓ. 286 ఎఫ్ లోని భద్రత ప్రమాణాలను, నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. సిపిఆర్, ప్రథమ చికిత్స గురించి స్కూల్ బస్సు డ్రైవర్లకు నేర్పించి కౌన్సెలింగ్ ఇచ్చారు.





# నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్

## మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 15 మంది మైనర్లకు 75,000/- జరిమాన

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల ఏఎస్పీ మంద.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల పట్టణంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ సెంటర్, సంజీవనగర్ గేట్ ,కోవెలకుంట్ల జంక్షన్, వై జంక్షన్, మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్ ,సిటీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ గాంధీ చౌక్, బైర్మల్ వీధి మొదలగు ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో 15 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడగా వారి ఒక్కొక్కరికి 5000/- చొప్పున 75,000/- జరిమాన విదించడం జరిగింది, రోడ్డు ప్రమాదాల నివారించుటకు, తల్లిదండ్రులు, యువతలో చట్టపరమైన అవగాహన కల్పించడం కొరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తమ ప్రాణాలను కాపాడుకోవాలని నంద్యాల పట్టణ కేంద్రంలో ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో (మోటార్ వాహన చట్టం నిబంధనలు) ఎంవి యాక్ట్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబడుతుందని,లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టరీత్యా నేరం, వాహనం నడిపిన మైనర్‌కు, వాహనం ఇచ్చిన యజమాని లేదా అతని సంరక్షకుడిపై 5,000 వరకు జరిమానాతో పాటు 3 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది. మైనర్లు అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గుర్కై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడంతోపాటు, ప్రాణాలు కోల్పోతున్నారు. కావునప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తల్లిదండ్రులకు, మైనర్లకు తెలియజేయడం జరిగింది. తల్లితండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించడంతోపాటు మైనర్ డ్రైవింగ్ ను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించరాదని ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే కుటుంబాలలో తీరని నష్టం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 160 ఫిర్యాదులు

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 160 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని..**





1) శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన బండి స్వామిదాస్, మహాదేవపురం గ్రామ పొలిమేరలోని తన 5 ఎకరంల పొలముకు, రుద్రవరం మండలం కోటకొండ కొత్తూరు గ్రామానికి చెందిన పగిడి చంద్రపాల్ పొలంలో నుండి రస్తా ద్వారా గత 60 సంవత్సరముల నుంచి రాకపోకలు జరుపుతున్నామని, పగిడి చంద్రపాల్ ఈ సంవత్సరం నుండి నా పొలం గుండా వెళ్లడానికి వీలులేదు అని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాడని ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 2) పాణ్యం మండలం, తమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య గురువయ్య అను రైతులకు 2024 లో బేయర్ కంపెనీకి చెందిన ఏజెంట్లు జగన్, శ్రీరాములు, వెంకటరమణ అనువారు మొక్కజొన్న సీడ్ విత్తనాలు ఇప్పించి పండిన తర్వాత క్వింటల్ కు 3500 ప్రకారం కొంటామని, నష్టం వస్తే ఎకరానికి 70000 నుండి 80000 రూపాయలు నష్టపరిహారం ఇస్తామని చెప్పి మా చేత పంట వేయించారు, పంట నష్టం వచ్చిందని నష్టపరిహారం ఇవ్వమని అడగగా ఈరోజు ఇస్తాం రేపు ఇస్తామని గత ఎనిమిది నెలల నుండి చెప్పుకుంటూ వస్తున్నారు కానీ ఇవ్వలేదు మమ్మల్ని మోసం చేసిన కంపెనీ పై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని ఎస్పీకి ఫిర్యాదు చేసారు.

3)అనంతపురం జిల్లా తాడిపత్రి మండలానికి చెందిన దాసరి చిన్న రవి అను అతనికి కొలిమిగుండ్ల మండలం, కంభవారిపల్లె గ్రామానికి చెందిన వడ్డే శంకర్ నారాయణ రైల్వేలో టిసి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 14 లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడని, డబ్బులు ఇవ్వమంటే, ఇవ్వడం లేదని జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు గారు పాల్గొన్నారు.

# పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానం

## నంద్యాల జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** ది జిల్లాలో రిటైర్మెంట్ కాబడిన పోలీసులకు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో,
సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పనిచేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని, మీ సేవలు చిరస్మరణీయం చిరస్మరణీయమని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు.

**పదవి విరమణ పొందిన వారి వివరాలు**

సత్యనారాయణ 1982 లో మొదటగా పోలీస్ శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి కర్నూల్ జిల్లాలో కర్నూల్ తాలూకా,ఆళ్లగడ్డ టౌన్, ఆత్మకూరు, చిప్పగిరి,మిద్దూర్, నంద్యాల ట్రాఫిక్,పాణ్యం కానిస్టేబుల్ గా సేవలు అందించి, హెడ్ కానిస్టేబుల్ గా ఆళ్లగడ్డ రూరల్, నందివర్గం, నంద్యాల త్రి టౌన్, సంజామలలో,
సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బనగానపల్లె, నంద్యాల టూ టౌన్, రేవనూరు, ఉయ్యాలవాడ, నంద్యాల త్రీ టౌన్, ఆళ్లగడ్డ టౌన్, దొర్నిపాడు స్టేషన్ లలో సేవలందించారు.
ఎస్పీ గారు మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 43 సంవత్సరాలు పోలీసు శాఖకు సేవలందించి,265 రివార్డ్స్ పొందడం అభినందనీయమన్నారు. ఇంకా ఎస్సై ట్రైనింగ్ లో ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం, నంద్యాల జిల్లా బెస్ట్ ఎస్ఐగా జిల్లా కలెక్టర్ గారితో అవార్డు పొందటం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేవేంద్ర కుమార్ 1986లో మొదటగా పోలీస్ శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి నంద్యాల వన్ టౌన్ , పెద్ద కడుబూరు, ఆలూరు, సిరివెళ్ల, మహానంది, రేవనూరు మొదలగు పోలీస్ స్టేషన్ లలో పనిచేయడం జరిగింది. ఇప్పటివరకు సుమారు 36 సంవత్సరాలు పోలీసు శాఖకు సేవలందించడం



జరిగింది. వెంకటసుబ్బయ్య 1989లో మొదటగా పోలీస్ శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి కొత్తపల్లి, ఆళ్లగడ్డ, ఆలూరు, కోవెలకుంట్ల, మహానంది,బనగానపల్లె మొదలగు పోలీస్ స్టేషన్లలో, పనిచేయడం జరిగింది ఇప్పటివరకు సుమారు 36 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలు అందించడం జరిగింది. జారప్ప
ఆర్ముడు రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్. జారప్ప మొదటగా 1987 లో పోలీసు శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి సుమారు 38 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలందించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ నిబద్దత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. మీరు సుదీర్ఘకాలం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీసు శాఖకు సేవలందించడం ఎంతో గర్వంగా ఉందని,మీరందరూ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు.
పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్.పి భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు మాట్లాడుతూ ఇప్పుడు రిటైర్మెంట్ అవుతున్న వారు కానిస్టేబుల్ గా రిక్రూట్మెంట్ అయినప్పటి నుండి పోలీస్ సేవలో తనతో కలిసి పని చేశారని అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. ఎంతో అంకితభావంతో విధుల పట్ల నిబద్ధతతో,అధికారుల పట్ల గౌరవంతో పనిచేశారని వారిని కొనియాడారు.కానిస్టేబుల్ స్థాయి నుండి హెడ్ కానిస్టేబుల్ గా, ఏఎస్ఐగా ఎస్సైగా ప్రమోషన్ పొంది రిటైర్మెంట్ కావడం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని, ముందున్న జీవితంలో దేవుడు మీకు మంచి ఆయురారోగ్యాలను ఇవ్వాలని,మీరు కుటుంబంతో సంతోషంగా గడపాలని దేవున్ని కోరుకుంటున్నట్లు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పి చంద్రబాబు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల సిఫారసులతో అడ్డంగా

# సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్స్ భర్తీకి రంగం సిద్ధం

**రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవి ఉజ్వల్ అసిస్టెంట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేత**

**అనంతపురం ఎడ్యుకేషన్, జూన్ 30 ( రిపబ్లిక్ న్యూస్ )** పట్టణంలోని సమగ్ర శిక్ష ప్రాజెక్టులలో సెక్టోరియల్ అసిస్టెంట్ సెక్టోరియల్ భర్తీ చేయడానికి తన సొంత విదానాలను ఆలోచనలతో జీ ఓ లకు రూల్స్ కు విరుద్ధంగా ప్రజాప్రతినిధుల డైరెక్షన్స్ లో అడ్డంగా భర్తీ చేయడానికి అధికారులు నిర్ణయించి వారికి అనుగుణంగా నోటిఫికేషన్ విడుదల చేశారని రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీ.వి.ఉజ్వల్ తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో అధ్యక్షులు ఉజ్వల్ మాట్లాడుతూ పోస్టుల భర్తీలో అకడమిక్ మార్కులకు 85 పాయింట్స్ పెట్టి ఇంటర్వ్యూలకు 15 పాయింట్స్ పెట్టడం వల్ల ఇంటర్వ్యూలో అవకతవకలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. కావలసిన వారికి పోస్ట్ ఇవ్వడానికి



అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేయాలనే ఆలోచనను సమగ్ర శిక్ష అధికారులు మానుకోవాలన్నారు. కావున ఇంటర్వ్యూల మీడియా సమక్షంలో నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. రూల్స్ జీ ఓ లు చూపిస్తూ కలెక్టర్ ని తప్పు దోవ పట్టిస్తూ ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారన్నారు. ఇదే జీ ఓ లకు రూల్స్ కు వ్యతిరేకంగా ఇప్పటికీ తన కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు ఈ జీ ఓ లు రూల్స్ వర్తించవా అని వీటి మీద అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అసిస్టెంట్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసామన్నారు. సమగ్ర శిక్ష అధికారులు కలెక్టర్ ను తప్పుదోవ పట్టించారు కావున సమగ్రశిక్ష ఏ పి సి గ తీరు అత్యంత దారుణమన్నారు. కావున సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ తన తీరు మార్చుకొని రూల్స్ జీ ఓ లు అందరికీ సమానంగా వర్తింపజేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం చేయాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనది

## : ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ షఫీ.

## పదవి విరమణ చేసిన ముల్లా అబ్దుల్ రబ్ కి ఘనంగా వీడ్కోలు.



**వెలుగోడు జూన్ 30 రిపబ్లిక్ న్యూస్:** వెలుగోడు మండలం రేగడగూడూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన ముల్లా అబ్దుల్ రబ్ ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ షఫీ, స్కూల్ కమిటీ చైర్మన్ దర్గయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనది అని అన్నారు.సామాజిక చైతన్యం సోషల్ బోధన ద్వారా మాత్రమే తెలుస్తుందని ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అబ్దుల్ రబ్ మాస్టారు అని కొనియాడారు. ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100 శాతం విజయం సాధించారని సభ లో వక్తలు కొనియాడారు. విద్యారంగంలో ఆయన చేసిన కృషి పాఠశాల అభివృద్ధికి దోహదపడినదిగా పేర్కొంటూ, ఆయన ఆశీర్వాదం పాఠశాల పై ఉండాలని కోరారు. ఈ పదవి విరమణ కొత్త ప్రారంభానికి నాంది కావాలని, రాబోయే రోజులు ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మక్బూల్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలి...

## -రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 29)** కర్నూలు నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలని.. షాపుల యజమానులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. మెడికల్ కాలేజీ బయట షాపులు ఉన్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. షాపుల నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. పలువురు మృతి చెందిన విషయాన్ని వారికి మంత్రి టి.జి భరత్ వివరించారు. ఈ షాపులు కోల్పోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా షాపులు ఇస్తామని భరోసా ఇస్తున్న విషయాన్ని వివరించారు. 25 సంవత్సరాల పాటు నెలకు 300 రూపాయలు అద్దె చెల్లించేలా షాపులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కొన్నినెలలుగా ఈ విషయంపై తాను మాట్లాడుతున్నానని అయినప్పటికీ ఇంకా ఒప్పుకోకపోతే ఎలాగన్నారు. షాపులు కోల్పోయినా ప్రత్యామ్నాయం చూపుతున్నామని ఈ విషయంలో ఎలాంటి ఆందోళనవద్దని మంత్రి టి.జి భరత్ వారికి అర్థమయ్యేలా చెప్పారు. రోడ్డు విస్తీర్ణానికి సహకరించాలని ఆయన కోరారు.

# వారం తర్వాత ధర్నాను ఉధృతం చేస్తాం

## : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు







**కొలిమిగుండ్ల జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)** కొలిమిగుండ్ల (మండలం) కల్వటాల గ్రామ సమీపంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని రైతులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.కొలిమిగుండ్ల నుండి రాంకో సిమెంట్ వరకు రైతులు ప్రజా సంఘ నాయకులతో కలిసి భారీ ర్యాలీని చేపట్టారు అనంతరం రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ గేటు ముందు బైఠాయించి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు.దీంతో ఫ్యాక్టరీ వద్ద ఉధృత వాతావరణం నెలకొనడంతో పోలీసుల కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారుఅనంతరం ఫ్యాక్టరీ అధికారులు వచ్చి తమ డిమాండ్లను ఉన్నత అధికారులకు తెలియజేస్తామని తమకు ఒక వారం గడువు కోరడంతో ప్రజా సంఘ నాయకులు ధర్నాను విరమించారు. అనంతరం సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శులు మాట్లాడుతూ....రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం,భూములిచ్చిన రైతులకు వారి కుటుంబంలో ఉద్యోగం వంటి డిమాండ్లను ఫ్యాక్టరీ వారి ముందుకు పెట్టామని ఒక వారం తర్వాత తమకు న్యాయం జరగకపోతే ధర్నాను కాస్త ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దీనిపై స్పందించి రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## కలబండి.దేవన్న కుమార్తె కౌసల్య, విజయ్ కుమార్ ల వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.



**పాములపాడు జూన్ 30 రిపబ్లిక్ న్యూస్:**-మండల కేంద్రమైన పాములపాడు కు చెందిన మాల మహానాడు రాష్ట్ర నాయకుడు దివంగత కలబండి.దేవన్న కుమార్తె కె.కౌసల్య, సిద్ధపల్లె గ్రామ మురహరి.విజయకుమార్ ల వివాహ వేడుకలో శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, కాంట్రాక్టర్ కలబండి.ఆనంద్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- ఎస్.షర్ఫుద్దీన్ అలి, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల అధ్యక్షుడు- ఎస్.షేక్షాఅలి, ఉపాధ్యక్షుడు-ఎస్ఎండి.రఫీ, జాతీయ బిసి సంఘం కార్యదర్శి డాక్టర్ బత్తుల. సంజీవరాయుడు,సోషల్ మీడియా ప్రతినిదులు కలబండి.మోషే ,జి. ప్రవీణ్, ముద్రగడ.శ్రీనివాసులు, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై. దానమయ్య, తదితరులు పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు కలబండి.వాసు, కే.శాంతయ్య, కె.సామేలు, కె.ఏసేపు, కే.రాజు కే.దానమయ్య, కే.రాజు, కె.సోల్మాన్, కె.దర్గయ్య, కే.బాల యేసు, కె.పెద్ద యేసేపు, జ్ఞానముత్తు, పి.బాలరాజు, పి.భాస్కర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎస్.ఎఫ్.ఐ.ఆల్ ఇండియా కమిటీ సభ్యురాలిగా షేక్ జాహిదా




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గం కంచికచర్ల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించారు జగ్గయ్యపేట ఎస్.జి.ఎస్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసారు జాహిదా. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడెడ్ విద్యాసంస్థలన్ని ప్రైవేటు చేస్తున్న సందర్భంలో (నందిగామ లో కె.వి.ఆర్ కాలేజి, జగ్గయ్యపేట ఎస్.జి.ఎస్ కాలేజి) ఎస్.జి.ఎస్. కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో ఎయిడెడ్ కొనసాగించాలని ఎస్.ఎఫ్.ఐ చేస్తున్న ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. తర్వాత ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలుగా జిల్లా గర్ల్స్ కన్వీనర్ గా కొనసాగుతూ హాస్టల్లో విద్యార్థుల సమస్యలపై ఉపకార వేతనాలు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పైన పెండింగ్ స్కాలర్ షిప్ లపై ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ విజయవాడ కే.బి.ఎన్ కళాశాలలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తి చేయడం జరిగింది. ఈనెల 27 నుంచి 30 తేదీ వరకు కేరళలో జరుగుతున్న జాతీయ మహాసభల్లో ఆలిండియా కమిటీ సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సామినేని ఉదయభాను.




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
ది.30 -06 -2025 (సోమవారం) నాడు తిరుమల తిరుపతి దేవస్థానం నందు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను గారు.

## "రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" సదస్సుకు రాష్ట్రం నుంచి హాజరుకానున్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో "రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అంశంపై సదస్సుకు రాష్ట్రం నుంచి హాజరుకానున్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొనడం జరుగుతుంది అని మునిసిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సదస్సు జులై 3, 4 తేదీల్లో హర్యానాలోని, గురుగ్రామ్ లో భారత పార్లమెంటు హర్యానా ప్రభుత్వ సహకారంతో. దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల చైర్మన్ లకు ఈ సదస్సు పై అవగాహన కల్పించడం కోసం రెండు రోజులు జాతీయ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు ఏపీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లను నామినేట్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కు అవకాశం దక్కింది. వీరందరికీ నోడల్ ఆఫీసర్ గా రాజమండ్రి మున్సిపల్ శాఖ రీజినల్ డైరెక్టర్ నాగ నరసింహా రావు వ్యవహరించనున్నారు అని తెలిపారు.

# ఆర్ & బీ శాఖ ఈఎన్ సీ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**ఏడాది పాలనలో ప్రభుత్వానికి ఎక్కువ పేరు తీసుకువచ్చిన అంశాల్లో రహదారుల అభివృద్ధి కూడా ఒకటి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**ఆర్ & బీ శాఖపై నేడు ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందన్న మంత్రి**

**నూతన ఈఎన్ సీగా బాధ్యతలు స్వీకరించనున్న వి. రామచంద్రకు మంత్రి అభినందనలు**







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
గత ఏడాది పాలనలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి అత్యంత ఎక్కువ పేరు తెచ్చిన కీలకమైన అంశాలలో రహదారులు అభివృద్ధి ఒకటని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. నేడు విజయవాడలోని ఆర్ &బీ కార్యాలయంలో ఆ శాఖ ఈ ఎన్ సీ నయ్యముల్లా, ఆర్ &బీ క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు పదవీ విరమణ ఆత్మీయ అభినందన సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేడు రిటైర్ కాబోతున్న ఈఎన్ సీ నయుముల్లా, సీఈ వెంకటేశ్వరరావులను మంత్రి ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించడం జరిగింది. అలాగే ఆర్ &బీ శాఖ నూతన ఈఎన్ సీ గా బాధ్యతలు స్వీకరించనున్న వి. రామచంద్రను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ &బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఏపీఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఆర్డీసీ ఎండీ ఎల్. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు, రేపు నియోజకవర్గంలో ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నప్పటికీ, మన ఆర్ &బీ శాఖ కుటుంబ సభ్యులకు సంబంధించిన రిటైర్ మెంట్ కార్యక్రమం జరుగుతున్న క్రమంలో ఇక్కడకు రావడం జరిగిందన్నారు. గత ఏడాది నేను నూతనంగా ఆర్ &బీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ. ఆర్ &బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఈఎన్ సీ నయుముల్లాతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ ఆర్ &బీ శాఖ పురోగతికి పనిచేశామన్నారు. నేడు ప్రభుత్వానికి గతేడాది పాలనలో అత్యంత పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన అంశాల్లో రోడ్ల మరమ్మతులు, రహదారుల అభివృద్ధి కూడా ఒకటని మంత్రి తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో గుంతలు పడి అతి దారుణంగా మారిన రోడ్లను మన ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఒక ఛాలెంజ్ తీసుకుని గుంతలు పూడ్చడం జరిగిందన్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయడంలో ఆర్ &బీ శాఖ అధికారుల పాత్ర కీలకమన్నారు. దీంతో నేడు ప్రజల్లో సైతం ఆర్ &బీ శాఖపై మరింత నమ్మకం పెరిగిందన్నారు. ఆర్ &బీ శాఖలో క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు అంతా కలిసి సమన్వయంతో ముందుకు సాగడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, ఆర్ &బీ శాఖకు మంచి పేరు వస్తోందన్నారు. నేడు రిటైర్ అవుతున్న ఉన్నతాధికారులు భవిష్యత్తులో కుటుంబంతో కలిసి ప్రశాంత జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదే సమయంలో వారి అనుభవం దృష్ట్యా, వారి విలువైన సూచనలు, సలహాలను భవిష్యత్తులో ఆర్ &బీ శాఖలో అవసరమైనప్పుడు వాడుకుంటామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

# ప్రజల ఆరోగ్యమే అసలైన సంపద

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).**





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
వత్సవాయి గ్రామంలో గల హై స్కూల్ లో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈరోజు ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి లోపములు ఉన్నవారికి ఉచితంగా కళ్లజోడులు, శుక్లముల ఆపరేషన్లు చేయుట మోకాళ్లు, కీళ్ల నొప్పులకు సంబంధించిన ఆర్థోపెడిక్ శిబిరం చెవి,ముక్కు,గొంతు సమస్యలకు సంబంధించి శిబిరం, స్కూల్ పిల్లలకు, గ్రామ ప్రజలకు జనరల్ వైద్య పరీక్షలు షుగరు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయుటకు మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు %ఆ% జనార్దన్ తో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే అసలైన సంపద అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యంఅందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో సహాయకరంగా ఉంటాయన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో వివిధ శాఖల నిపుణులైన డాక్టర్లు హాజరై ఉచితంగా వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సేవలను అందుకున్నారు. శిబిరాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, వాలంటీర్ల సహకారాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు.అనంతరం వత్సవాయి, షేర్ మహమ్మద్ పేట ప్రభుత్వ స్కూల్లో చదువుకొని ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, తొండపు జగన్ మోహన్ రావు, కట్టా వెంకట నరసింహారావు, నెల్లూరి శ్రీనివాసరావు, చిట్టూరి రమేష్, పెద్ది రామారావు, కనతాల రామకృష్ణ, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, నర్సనేని శ్రీను, వత్సవాయి, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 134 అర్జీలు

**- నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలి- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 134 అర్జీలు వచ్చాయని. వీటిని క్షుణ్నంగా పరిశీలించి గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పోలీసు శాఖకు సంబంధించి 36, రెవెన్యూ శాఖకు సంబంధించి 35, విద్యా శాఖకు 12, మునిసిపల్, పట్టణాభివృద్ధి 11, ఏపీసీపీడీసీఎల్‌కు 5, పంచాయతీరాజ్‌కు 4, మార్కెటింగ్‌కు 3, ఆరోగ్య శాఖకు 3, గ్రామీణ నీటి సరఫరాకు మూడు అర్జీలు వచ్చాయి. సర్వే, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్, విభిన్న ప్రతిభావంతులు శాఖ, ఆర్ఐవో, పౌరసరఫరాల విభాగాలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఉద్యాన శాఖ, ప్రభుత్వ పాలిటెక్నిక్, వ్యవసాయం, డీఆర్‌డీఏ, డ్వామా, బీసీ కార్పొరేషన్, ఇరిగేషన్, గ్రామ వార్డు సచివాలయాలు, దేవాదాయ, మైన్స్ అండ్ జియాలజీ, కాలుష్య నియంత్రణ మండలి, నీటి వనరులు విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ కాకుండా ప్రజా సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని. ఇందుకు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పైపులైన్లు లీకేజీ పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో కీసర పంపింగ్ స్కీం నుంచి మంచినీటి ట్యాంకుల సముదాయం వరకు ప్రధాన మంచినీటి సరఫరా పైపులైన్లు లీకేజీ కారణంగా కొద్ది రోజులుగా స్థానికులు ఇబ్బంది పడుతున్న క్రమంలో ఈరోజు ఉదయం నుండి 6 ప్రధాన పైపులైను (కోర్టు రోడ్డు, ట్యాంకుల రోడ్డు, డివిఆర్ కాలనీ చర్చి దగ్గర) మరమ్మత్తు పనులను పర్యవేక్షించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా మరమ్మత్తు పనులను పూర్తి చేసి ప్రజలకు మంచినీటికి ఎటువంటి సమస్య లేకుండా చూడాలని ఆయా ప్రాంతాల వారికి ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షిస్తూ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఫణి శ్రీనివాస్, రంగారావు, సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్ తాళ్లూరి మేరీ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దంపతులు.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ బిల్డింగ్ లో ఆర్టీసీ కండక్టర్ తాళ్లూరి మేరీ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు పాల్గొని పదవీ విరమణ పొందిన మేరీ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.. ఒక ఉద్యోగి జీవితంలో పదేళ్లు, ఇరవైయేళ్లు కాదు. నాలుగు దశాబ్దాలు ప్రజాసేవలో గడపటం గొప్ప విషయం. మీరు చూపిన నిబద్ధత, కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలి. సేవను మనస్ఫూర్తిగా చేయగలిగితే, పదవికి మించిన సంతృప్తి దొరుకుతుంది. రిటైర్మెంట్ అనేది ఒక ముగింపు కాదు, కొత్త జీవనయానానికి ఆరంభం. మిమ్మల్ని కుటుంబం కోసం, సమాజం కోసం మళ్లీ కొత్త దృక్పథంతో చూడగల అవకాశం ఇది. ఈ కార్యక్రమంలో RTC అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
పట్టణంలో మద్యం దుకాణాలపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో పలు రికార్డులను మద్యం నిల్వలను పరిశీలించి పలు మద్యం సీసాలను శాంపిల్ గా సేకరించి కాకినాడ పరీక్ష కేంద్రాలకు తరలించారు.బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మహానందికి నేడు డీసీ రాక

**మహానంది, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది దేవస్థానానికి తనిఖీ నిమిత్తం దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ మంగళవారం రానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తుల కోసం చేపడుతున్న సౌకర్యాలు, క్యూలైన్లు నిర్వహణ, ప్రసాదాల తయారీ, అన్నప్రసాదం పంపిణీ ఇతర విభాగాలలో పరిశీలించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే స్థానిక అధికారులు డీసీ వస్తుండటంతో పలు విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

## భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు





**మహానంది, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):**మహానందిలో సోమవారం రాత్రి పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఆలయ సూపరింటెండెంట్ నీలకంఠ రాజు ఆధ్వర్యంలో వేద పండితులు, రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ ,హనుమంత శర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

# పీవీఎన్ మాధవ్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆయనను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ. పీవీఎన్ మాధవ్ ఓ నిబద్ధత కలిగిన నాయకుడు అన్నారు. వారి తండ్రిగారు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం గల నేత అని. తన తండ్రి వారసత్వంగా వచ్చిన విలువలను మాధవ్ కూడా కొనసాగిస్తున్నారని అన్నారు. పార్టీ పట్ల మాధవ్ కున్న అంకితభావం వారి నాయకత్వంలో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. శాసన మండలిలో బీజేపీ వాయిస్‌గా ఎంతో ప్రభావవంతంగా వ్యవహరించారని తెలిపారు, నేషనల్ మీడియాలో బీజేపీ విధానాలను విశ్లేషణాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతుండడం ప్రతి కార్యకర్తకు గర్వకారణం అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో సాగుతోందని. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీ కి. విజన్ కలిగిన మాధవ్ తోడవ్వడం మంచి పరిణామమని అన్నారు. మాధవ్ నాయకత్వంలో ఏపీలో బీజేపీ పటిష్ట స్థితికి చేరుకుంటుందని డాక్టర్ ఏలూరి ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే తాజా మాజీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కూడా పార్టీని సమర్ధవంతంగా నడిపించారని కొనియాడారు. వారి నాయకత్వంలో బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తుచేసారు. అంతకుముందు అధ్యక్షుడు సోము వీర్రాజు, సుజనా చౌదరి, సత్యకుమార్ కూడా పార్టీని బలోపేతం చేసేందుకు ఎంతగానో కృషి చేశారని తెలిపారు.

# ఆదివాసులను అడవులనుండి దూరం చేయకండి.

**- ఆర్ఓఎఫ్ఆర్ సాగు భూముల్లో మొక్కలు నాటవద్దు...- షెడ్యూల్ 5 ప్రకారం గిరిజనుల హక్కులు కాపాడండి.**

**కేంద్రమంత్రి జుయల్ ఓరామ్ తో మాజీ ఎంపీ సోయం బాపురావు భేటీ..**

**ఆదిలాబాద్ 30 జూన్ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**ఆదివాసులను అడవుల నుండి దూరం చేసే జిఓ 49 ను రద్దుచేసి హరితహారం పేరిట పోడు భూముల్లో మొక్కలు నాటడం మానుకోవాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు కేంద్ర ప్రభుత్వాన్నీ కోరారు. సోమవారం న్యూఢిల్లీలో గిరిజన సంక్షేమ వ్యవహారాల శాఖ మంత్రి జ్యుయల్ ఓరంను కలిసి తెలంగాణలో ఆదివాసుల సమస్యలను, ముఖ్యంగా పోడు భూములకు పట్టాలు, జీవో 49 అంశాలపై చర్చించి వినతి పత్రం సమర్పించారు. టైగర్ కన్జర్వేషన్ పేరిట ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా ను అడవుల నుండి గిరిజనులను దూరం చేసేందుకు అటవీ అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మిగతా టైగర్ జోన్లలో గిరిజనులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లాలో జీవో 49 కారణంగా 339 గ్రామాల ప్రజలపై పెను ప్రభావం చూపుతోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాపాడుతూనే అటవీ



భూముల్లో హరితహారం పేరిట మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఆపివేయాలని మంత్రిని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీలోని షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనుల హక్కులకు భంగం కలిగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. గిరిజనులు గిరినేతలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు అందించేలా చూడాలని కోరారు.

## ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరిస్తాం...

**మంత్రి జుయల్ ఓరం హామీ..**

ప్రభుత్వం చట్టాలు తీసుకొచ్చేటప్పుడు బహిరంగ విచారణ పేరుతో ప్రజల అభిప్రాయాలను సేకరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్టు సోయం బాపూరావు తెలిపారు. ఆదివాసి గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లకుండా చట్టాలను కాపాడుతామని, గిరిజనుల సంక్షేమం అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఏ ప్రభుత్వమైనా జీవోలు తీసేటప్పుడు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఈ విషయంలో సానుకూలంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సోయం బాపూరావు వివరించారు. త్వరలోనే తెలంగాణలో పర్యటించి గిరిజనుల స్థితిగతులపై పరిశీలిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.

# భవిష్యత్ తరాలకి అంబేద్కర్ ని పరిచచయం చెయ్యాలి

## అతను స్థాపించ్చిన రిపబ్లిక్ పార్టీ ని మనం ఆధరించాలి

**: అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణలో డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ రిపబ్లిక్ పార్టీ అఫ్ ఇండియా (బి. ఎ)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు.**







**విజయవాడ 30 జులై ( రిపబ్లిక్ న్యూస్ ) :**
రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి దేవీప్రసాద్ సోమవారం కృష్ణా జిల్లా ఘంటసాలపాలెంలో డాక్టర్ బి. ఆర్ అంబెడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యుడు, మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ ఎస్సి కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, దళిత నాయకుడు పంతగాని రమేష్, కృష్ణా జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవీ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరు డాక్టర్ అంబెడ్కర్ గురించి తెలుసుకోవాలన్నారు. అంబెడ్కర్ స్వాతంత్ర్య పోరాటం చేస్తూనే దేశంలో దళిత, వెనుకబడిన కులాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. రెండు దఫాలుగా బ్రిటిష్ వారితో రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని భారత దేశంలోని నిమ్న వర్గాల హక్కులకోసం డాక్టర్ అంబెడ్కర్ గొంతు విప్పారని చెప్పారు. అలాగే స్వాతంత్ర్యానంతరం దేశానికీ రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ అంబెడ్కర్ అని కొనియాడారు. స్వతంత్ర భారత దేశంలో రిజర్వు బ్యాంకు, సుప్రీమ్ కోర్టు వంటి ఉన్నతమైన అనేక సంస్థల ఏర్పాటులో డాక్టర్ అంబెడ్కర్ కృషి మర్చిపోలేనిది అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అంబెడ్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చి భవిష్యత్ తరాలకు అంబెడ్కర్ ను పరిచయం చేయాలని డాక్టర్ దేవీప్రసాద్ కోరారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ను డాక్టర్ అంబెడ్కర్ స్థాపించారని, ఆ పార్టీ ద్వారా మహారాష్ట్రలో ఎన్నికల్లో పాలొగొన్నారని గుర్తుచేశారు. ఆ పార్టీ ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లో ప్రారంభం అయిందని, రానున్న ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా( భీమారావు అంబేద్కర్) పోటీ చేస్తుందని డాక్టర్ దేవీప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ను ఆదరించాలని అయన కోరారు.

# అనారోగ్యంతో రెవెన్యూ సహాయకుడి మృతి



**తలారి లింగన్న మృతదేహానికి పూలమాలలు వేస్తున్న ఆర్ఐ నరసింహులు**

**బండి ఆత్మకూరు, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో రెవెన్యూ సహాయకుడిగా పనిచేస్తున్న తలారి లింగన్న 70 అనారోగ్యం కారణం చేత సోమవారం మృతి చెందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ పద్మావతి, డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్, ఇతర రెవెన్యూ అధికారులు ఆయన మృతిపై వారి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆర్ ఐ నరసింహులు, స్థానిక వీఆర్వో ఈశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ క్రమంలో మృతుడి మట్టి ఖర్చుల నిమిత్తం రెవెన్యూ అధికారులు ఆర్థిక సాయం అందించారు. వారి వెంట పలువురు వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

# మంచి సేవలు మరువరానివి

**- ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి**

**పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనంగా సన్మానం**



**సిహెచ్ వో సులోచనమ్మ ను సన్మానిస్తున్న డాక్టర్ భావన, సిబ్బంది**



**ఎంపీడీవో దస్తగిరికి మమంటూ అందజేస్తున్న ఎంపీపీ సంజీవరెడ్డి**

**బండి ఆత్మకూరు,జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్) : -** ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే ప్రజలు ఆ సేవలను మరపురాని సేవలుగా గుర్తించుకుంటారని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో దస్తగిరి పదవీ విరమణ పొందడంతో ఆయన ఇతర అధికారులతో కలిసి శాలవాలతో ఘనంగా అలాగే తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు వెంకటేశ్వర్లు,ఏసు పాదం, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ గా పనిచేస్తున్న గుండెపోగు సులోచనమ్మ పదవి విరమణ పొందారు. దీంతో ఆయా కార్యాలయాల్లో వేరువేరుగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో అధికారులు, వారి సహచర ఉద్యోగులు పాల్గొని వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీతో పాటు తహసిల్దార్ పద్మావతి, డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్ ఎంపీడీవో, వీఆర్వోల సేవలను ప్రశంసించారు. అలాగే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భావన, ఇతర వైద్యాధికారులు వైద్యరంగంలో సులోచనమ్మ సేవలను కొనియాడారు. ఆమె వృత్తి రీత్యానే కాకుండ ఉద్యోగుల సమస్యల పోరాటంలో ముందుండి నడిపిస్తూ కీలకంగా పని చేశారని గుర్తు చేసుకున్నారు. అనంతరం వీఆర్వోలకు మేళతాళాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, సహచర ఉద్యోగులు వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి

# గొర్రెల కాపరుల ఆత్మీయ సన్మానం

**పాల్గొన్న యాదవ కుర్మ లు గొర్రెల కాపరులు -భారీ సంఖ్యలో ఘన స్వాగతం**

**బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేసిన ఎస్సి ఎస్టీ మైనారిటీ వృద్ధుల వికలాంగుల సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన వారి ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో నష్టపరిహారం చెల్లింపు, విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో తో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో యాదవ సోదరులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మరణించిన మేకలు గొర్రెలకు నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున 8 లక్షల 70 వేల రూపాయల పరిహారం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ధర్మారం మండలంలో నూతనంగా ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ధర్మారం మండల ప్రజల ఆశీర్వాదంతో నేడు క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 15 రోజుల క్రితం చామనపల్లి గ్రామంలో 52 గొర్రెలు విద్యుత్ షాక్ తో , 20 రోజుల క్రితం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో 100 గొర్రెలు అనారోగ్యంతో మరణించగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంబంధిత పాడి రైతులను ఓదార్చి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారని మంత్రి ఆదేశాల మేరకు చామనపల్లి గ్రామంలో 9 మంది లబ్ధిదారులకు 3.64 లక్షల రూపాయల, బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో 5 మంది లబ్ధిదారులకు 5.1 లక్షల పరిహారం నేడు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్ రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , ధర్మారం తహసిల్దార్, లిధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు



మేకల మల్లేశం మారం తిరుపతి యాదవ్ వేల్పుల నాగరాజు సంగ రంజిత్ ఎలుక రాజు ఆవుల ఎల్లయ్య మల్లయ్య మెండే మహేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇదుల శ్రీనివాస్ యాదవ్ ఇరవేణి శ్రీనివాస్ తిరుపతి శేఖర్ పొన్నవేణి స్వామి కొమ్మ లచ్చయ్య ఓదెలు పర్వతాలు ఆవుల మహేష్ యాదవ కుర్మ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల సమన్వయ లోపంతో విఫలమైన తుమ్మిందపాళ్యం గ్రామ సివిల్ రైట్స్ డే.







**చిత్తూర్ రూరల్ 30 జున్ ( రిపబ్లిక్ న్యూస్ ):** చిత్తూర్ జిల్లా, చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాలెం లో ఈరోజు జరిగిన సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం,) అధికారుల హాజరుకానందువలన విఫలమైనది, ఇంతకు ముందు తుమ్మిందపాళ్యం గ్రామంలో లొ లొపించిన సామాన్య వసతులు పై గ్రామ ప్రజలు కలెక్టర్ గారికి సమర్పించిన్న అర్జీకి స్పందిస్తూ ఈ రోజు చిత్తూర్ రురల్ల ఎం. ఆర్. ఓ జయప్రకాశ్ అధ్యక్షతన తుమ్మిందపాళ్యం గ్రామ ప్రాదమిక పాఠశాలనందు పౌర హక్కుల సమావేశం ఈ రోజు 30 జూన్ జరుపతలిచి నిర్ణయించడం జరిగింది, ఈ సమావేశంకి ఎం. ఆర్. ఓ. తో బాటు గ్రామ సర్పంచ్ మరియు ఆర్. ఐ. పవన్ కుమార్ మరియు జిల్లా %ఎ/ర్% డి. వి. ఎం సి. మెంబెర్లు వి.రాజకుమార్ టి.వరలక్ష్మి హాజరైయ్యారు సమావేశానికి హాజరువ్వాల్సిన వి. ఆర్. ఓ., చిత్తూర్ రూరల్ సి. ఐ.మరియు పారిశుధ్య శాకా అధికారులు కానీ గ్రామ నీటి వసతుల శాఖకి సంబంధించిన అధికారులు కానీ,రేషన్ డీలర్ కానీ హాజరు కానందున ఈ సమావేశంలో ప్రజలు అభ్యరదించిన ఈ శాఖలకు సంబంధించిన సమస్యలు కావడంతో సమస్యలు ఏదీ పరిష్కరించకుండానే సమావేశం ముగించాలిసి వచ్చింది ఈ సమావేశంలో డి . వి. ఎం. సి. మెంబెర్ రాజకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు బడుగు, బలహీన వర్గాల వారి కోసం పొందుపరిచిన రాజ్యాంగం హక్కులని యువత సారైన దిశగా వాడుకోవాలని, అంటూ చదువు మీద ధ్రుష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలంటూ మత్తు వ్యాసనాలకి బానిసలూ కాకుండా బలహీనలుగానే మిగిలిపోకూడదన్నారు, ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలు ప్రజలు పాల్గొని తమ సమస్యల్ని అధికారులకి విన్నవించుకున్నప్పటికి, సంబంధిత అధికారుల సమన్వయ లోపం వలన సామావేశం విఫలం అవ్వడం గమనార్హం.

# ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

### మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్

### హనుమప్ప టీచర్ కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ



**యాలాల 30జూన్ (రిపబ్లిక్ న్యూస్)** ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాలాల మండల ప్రభుత్వ పాఠశాల లో పనిచేసిన ఉపాధ్యాయుడు హనుమప్ప పదవీ విరమణ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు మంచి నడవడిక, చదువు, క్రమశిక్షణ నేర్పినాడని అన్నారు. సార్ యొక్కమిగితా శేష జీవితం సంతోషంగా గడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఛత్రపతి మహారాజ్ యువసేన సభ్యులు, గ్రామస్థులు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి మన్నలను పొందిన వ్యక్తి ఎస్ఐ మహిపాల్ రెడ్డి

### మహిపాల్ రెడ్డికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి







**తాండూరు జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
విధి నిర్వహణలో అధికారులతో పాటు అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న వ్యక్తి తాండూరు ఎస్ఐ మహిపల్ రెడ్డి అని,ఆయన సేవలు మరువ లేనివి అని తాండూరు డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు
సోమవారం తాండూరు డీఎస్పీ కార్యాలయంలో పదవీ విరమణ పొందుతున్న మహిపాల్ రెడ్డి నీ శాలువా, పులమాలలతో ఘనంగా డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి, పట్టణ సీఐ సంతోష్ కుమార్ సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ..పోలీసులు ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్ఐ మహిపల్ రెడ్డి అంచలంచలుగా పదవులు పొంది సేవలను అందించాలని అన్నారు. పోలీస్ శాఖ తో పాటు ప్రజలతో మమేకంగా ఉండి అందరి మన్నలను పొంది సేవలను అందజేశారని అన్నారు.ఆయన అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు ప్రశంసనీయం

## : కలెక్టర్ రాజకుమారి -ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం

- వైద్యుల దినోత్సవ పురస్కారాలు అందుకున్న వైద్యులు
- కోడూరు ప్రభాకర్ రెడ్డి, మురళీధరరావు,శరత్ చంద్రారెడ్డి, శేష ఫణి, జ్యోతి వాణి, ఆశాలత, సరిత,
- వైద్యుల దినోత్సవ సామాజిక సేవ పుర్రస్కారాల్లు అందుకున్న ఎంపీ.వి. రమణయ్య, చిత్తలూరి రామచంద్రయ్య







**నంద్యాల జూన్ 30( రిపబ్లిక్ న్యూస్) :**
ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక జయంతా ఫంక్షన్ హాల్ సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్యఅతిథిగా,గౌరవ అతిథులుగా ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలరాజు,రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ అధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.
కలెక్టర్ రాజకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ బి. సి.రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐఎంఏ వైద్యుల దినోత్సవ పురస్కారాలను ప్రముఖ కవి, రచయిత ప్రొద్దుటూరు కు చెందిన డాక్టర్ డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి, నంద్యాల వైద్యులు డాక్టర్ మురళి ధర్ రావు, డాక్టర్, డాక్టర్ శరత్ చంద్ర రెడ్డి, డాక్టర్ శేష ఫణి,డాక్టర్ జ్యోతి వాణి, డాక్టర్ ఆశాలత,డాక్టర్ సరిత, సామాజిక సేవలకు జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పి.వి. రమణయ్య, చిత్తలూరి రామ చంద్రయ్య లకు కలెక్టర్ రాజకుమారి అందజేసి అభినందించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ . వైద్యులు రోగి ప్రాణాలు కాపాడడానికి తమ శాయ శక్తుల ప్రయత్నం చేస్తారని, వైద్యో నారాయణో హరి గా భారత సంస్కృతిలో చెప్పారన్నారు. కోవిడ్ సమయంలో వైద్యులు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి చేసిన సేవలు సమాజం ఎన్నటికి మరువదన్నారు. వైద్యులు మానవతా దృక్పథంతో సేవలందించాలని పిలుపునిచ్చారు.నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు.డాక్టర్ బాల రాజు,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ దేశంలో 1928లో ప్రారంభించబడిందని ఇప్పుడు 35 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో 1750 బ్రాంచీలలో నాలుగు లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద వృత్తి స్వచ్ఛంద సంస్థ ఐఎంఏ అని అన్నారు.దేశంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి కృషి చేస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100 బ్రాంచ్ లలో ఇరవై రెండు వేల మంది ఐఎంఏ సభ్యులు అటు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని ,వీరి రక్షణ చట్టాన్ని రాష్ట్రంలో మరింత కఠిన తరం చేయాల్సిన అవసరం ఉందని అదేవిధంగా జాతీయస్థాయిలో కూడా వైద్య రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.
కలెక్టర్ రాజకుమారిని నంద్యాల వైద్యులు ఘనంగా సత్కరించి అభినందించారు.
జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులకు, వైద్యుల కుటుంబ సభ్యులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ బాలరాజు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి,ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ ,నంద్యాల శాఖ మహిళా విభాగ నాయకులు డాక్టర్ నర్మద ,డాక్టర్ నాగమణి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ శైలజ, డాక్టర్ సునీత, డాక్టర్ లలిత అధిక సంఖ్యలో వైద్యులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. వైద్యుల దినోత్సవ నిర్వహణకు డాక్టర్ హరినాధ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ సంజీవ్ కుమార్, డాక్టర్ సరిత, డాక్టర్ రామ సుబ్బారెడ్డి, డాక్టర్ రూపేంద్ర నాథ్ రెడ్డి సహకారం అందించారు.

# తక్కువ ధరకే బంగారమని ఏడు కోట్ల టోకరా

## నిందితులను అరెస్ట్ చేసిన కర్నూల్ 3 టౌన్ పోలీసులు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 29)**
తక్కువ ధరకు బంగారం ఇస్తామని చెప్పి ఏడు కోట్ల రూపాయలు మోసం చేసిన నిందితులను అరెస్ట్ చేసిన కర్నూల్ డిఎస్పి ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందిడా. రాజేంద్ర ప్రసాద్, వయసు 55సం,, తండ్రి పేరు లేట్ పి. వేంకటేశ్వర రావు ఇంటి నంబర్ 29-13-14, ఫ్లాట్ నెంబర్ 105, భద్రి హైట్స్, సూర్య రావు పేట, విజయవాడ అను పిర్యాది 18.06.2025 వ తేదీన కర్నూలు మూడవ పట్టణ స్టేషన్ కు వచ్చి తక్కువ దరకు బంగారము ఇస్తాము అని చెప్పి నమ్మించి తన వద్ద నుండి సుమారు 7,32,00000/- (ఏడు కోట్ల 32 లక్షల రూపాయలు నగదు రూపములో మరియు బ్యాంక్ ద్వారా తీసుకున్నారు అని, నిలదీసి ఆదిగినందుకు ముద్దాయిలు తనని బెదిరించి 2025 సం, మార్చి మొదటి వారములో కర్నూలు పావని లడ్జ్ లో ఉండగా, పోతురాజు రతన్ కుమార్, జస్వంత్, వసంత్, విశ్వనాథ్, దేవరకొండ సుధీర్, పీటర్ పాల్ మరియు శివకుమార్ రెడ్డి లు చంపుతామని బెదిరించి తన వద్ద నుండి బలవంతముగా మరొక రు.50,000/- రూపాయిలు తీసుకున్నారని ఫిర్యాదు యిచ్చినాడు. కర్నూల్ 3 టౌన్ పోలీసులకు సదరు నేరస్తులు నెల్లూరు జిల్లా కావాలి లో వున్నారు అని సమాచారము రాగానే, ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది 26.06.2025 వ తేదీన %ూా%5 ముద్దాయి దేవరకొండ సుధీర్ ఇంటి నంబర్ 11-33-614/6 వద్దకి వెళ్ళగా, మేము వస్తునాము అని ముందుగానే గుర్తించి, అక్కడ నుండి దేవరకొండ సుధీర్, పీటర్ పాల్ మరియు. శివకుమార్ రెడ్డి పారిపోయినారు. అంతట ఆ ఇంటి గురించి విచారించగా, ఇంటిలోపలి నుండి తప్పించుకొని పోవటానికి నాలుగు దారులు ఉన్నవి అని తెలిసినది. అంతట ఆ ఇంటిని పరిశీలించాలి అని అనుకోని



మా యొక్క సిబ్బంది కావాలి ఎమ్మార్వో ఆఫీసుకు వెళ్ళి ఇద్దరు వీఆర్వో లను పిలుచుకొని ఆ ఇంటిని సోదా చేయగా, ఇంటిలో క్యాష్ క కౌంటింగ్ మిషన్స్ రెండు పోలీస్ లారీలు -రెండు, హ్యాండ్ కప్స్ ఒకటి సాంసంగ్ సెల్ఫోన్, రెడ్మీ సెల్ ఫోన్, బ్లూ కలర్ వన్ ఫ్లస్ సెల్ ఫోన్, బ్లాక్ కలర్ వన్ ఫ్లస్ సెల్ ఫోన్, లావా చిన్న సెల్ ఫోన్, హెచ్ పి ల్యాప్ టాప్, వాకి టాకీలు-2, రెండు పోలీస్ యూనిఫామ్స్. 200 వందల రూపాయల నోట్ల కట్టలు2 మొత్తం 40,000/- రూపాయలు దొరికినవి ఇంటి బయట నంబర్ లేని బోలెరో వాహనము ఉన్నాయి అంతటా దేవరకొండ సుదీర్ ఇల్లు. ఆ ఇంటికి ఎదురుగా కడుతున్న పీటర్ పాల్ మినిస్ట్రీస్ పేరుతో గల ఇల్లు పై కేసులో ఫిర్యాది అయిన డా.రాజేంద్ర ప్రసాద్ మరియు మారికొందరిని మోసం చేసి తీసుకున్న డబ్బుల ద్వారా నిర్మించుకొన్నవి అని తెలిసినది. ఇంటి నందు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నవి అని మరియు ఇంటి లోపల ఉన్న వస్తువులు నెరమునకు ఉపయోగించే విధంగా ఉన్నందున మరియు దర్యాప్తు నిమిత్తం ఇంటి నందలి సాక్ష్యదారాలు రూపుమాపకుండా జాగ్రత్త పరుచుటకు కావాలి ఎమ్మార్వో ద్వారా రెండు ఇండ్లను సీజ్ చేయడమైనది.
ఆ తరువాత డి.ఎస్.పి బాబు ప్రసాద్ కర్నూలు ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి ముద్దాయిల గురించి వెతకగా, 30.06.2025 వ తేదీన ఉదయము 08.30 గంటల సమయంలో కర్నూలు టౌన్ దేవనగర్, %మీూ%9. లాడ్జ్, రూమ్ నంబర్ 201లో పైన తెలిపిన ముద్దాయిలు ఉన్నారు అని తెలిసి %జ×% శేషయ్య తన సిబ్బంది సహాయముతో లాడ్జ్ కు వెళ్ళి అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4 చిన్న ఫోన్స్, 3 స్మార్ట్ ఫోన్స్, చిన్న దొంగ బంగారము బిస్కెట్స్ 16, పెద్ద దొంగ బంగారము బిస్కెట్స్-15, రూ.6,00,000/- నగదు మరియు మూడు కార్లను పంచాయితదారుల సమక్షములో సీజ్ చేయడమైనది, . పోతూరాజు రతన్ కుమార్, వయసు 34 సం., తండ్రి పేరు %ూ%. శాంతి పవన్ కుమార్ ఏ వసంత్. ప్లాట్ నంబర్ 26-41, వెంగళరావు నగర్, కావాలి, నెల్లూరు జిల్లా,
పాలకీర్తి జస్వంత్, వయసు 34 సం., తండ్రి పేరు %ూ%. సుబ్రమణ్యం, ఇంటి నెంబర్ 26-41, రామకృష్ణ నగర్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, కొవ్వూరు, నెల్లూరు జిల్లా, పోతూ రాజు శాంతి పవన్ కుమార్ వసంత్, వయసు 59 సం.. తండ్రి పేరు లేట్ %ూ%. జోసెఫ్, ప్లాట్ నంబర్ 26-41, వెంగళరావు నగర్, కావాలి, నెల్లూరు జిల్లా,
కట్ట శ్రీకాంత్ విశ్వనాథ్ పోతూరాజు శాంతి పవన్ కుమార్ ఏ వసంత్, వయసు 59 సం., తండ్రి పేరు లేట్ %ూ%. జోసెఫ్, ప్లాట్ నెంబర్ 26-41, వెంగళరావు నగర్, కావాలి, నెల్లూరు జిల్లా అరెస్టు చేయడం జరిగింది
మిగితా ముద్దాయిలు అయిన దేవరకొండ సుధీర్, పీటర్ పాల్ మరియు శివకుమార్ రెడ్డి పరారీలో వున్నారు వారిని కూడా త్వరలో పట్టుకుంటామని కర్నూల్ డిఎస్పి తెలియజేశారు

# ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించేందుకే

## పోలీసుల ఫ్లగ్ మార్చ్ ఫస్ట్ - డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి





**తాండూరు జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)** వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పట్టణంలోని పురవీధుల్లో ఫ్లగ్ మార్చ్ ఫస్ట్ నిర్వహించారు. తాండూరు పోలీసులతో ప్రజల్లో ఒక భద్రత భావాన్ని కల్పించడానికి మార్చ్ ఫస్ట్ నిర్వహించడం జరిగిందని తాండూరు డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

# ఎంజేపీ గురుకులంలో మాదిరి ఎన్నికల నిర్వహణ




**రంగారెడ్డి, చేవెళ్ల జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)** మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య భావన రావడం కోసం భారత ప్రభుత్వ ఎన్నికల విధానాన్ని అనుసరిస్తూ,అవి ఏ విధంగా నిర్వహించబడతాయో పూర్తి అవగాహన కలిగించే విధంగా సాంఘిక శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో స్కూలు మరియు కళాశాల స్థాయిలో విద్యార్థి నాయకులను ( సిపిఎల్,ఎస్పిఎల్)ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ముఖ్య అధికారిగా ప్రిన్సిపాల్ జంగం నరేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులు పారదర్శకమైన నీతి నిజాయితీ కలిగిన వారిని ఎన్నుకోవడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ లింగస్వామి, పీడీ శ్రీనివాస్,పిఓ గణేష్, ఉపాధ్యాయులు, రమేశ్, నాందేవ్, మణిమాల,కృష్ణవేణి, నిర్మల,అనిత అస్మా, సుమలత,భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖలో హరినాధరావు సేవలు మరువలేనివి

**నంద్యాల..జూన్..30 (రిపబ్లిక్ న్యూస్)**
రెవిన్యూ శాఖలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన హరినాధరావు సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జేసి సి విష్ణు చరణ్ లు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని భూ విభాగం సూపరింటెండెంట్ హరినాధరావు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టరు, జేసి, డిఆర్ఓ, ఆర్డీవోలు, కలెక్టర్ వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, సిబ్బంది తదితరులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతం చేయండి

## డ్రైడే-ఫ్రైడే ను పటిష్టంగా అమలు చేయాలి..జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

**నంద్యాల..జూన్..30 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో జూలై 1 నుంచి డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించి డెంగ్యూ నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో డెంగ్యూ మాసోత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను జెసి, వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూలై నెలలో జాతీయ డెంగ్యూ మాస ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఇందుకు ప్రభుత్వం మూడు పద్ధతులను పాటించాలని సూచించిందని చెప్పారు.. డెంగ్యూను ఓడించడం, నీటిని పరిశీలించడం, శుభ్రం చేయడం, మూతల పెట్టడం తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే మలేరియా నివారణకు కూడా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2047 విజన్ ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని... డెంగ్యూ, మలేరియాలను నివారించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదనకు కాదేది అనర్థం..



**అవును అది నిజమే నా.. కాదా..? అనేది ప్రశ్నార్థకం..**

**నంద్యాల.. జూన్..30(రిపబ్లిక్ న్యూస్)**

**సాధారణంగా రాష్ట్ర ఏ ప్రభుత్వాం అయినా ప్రజల బాగోగులు చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది అందులో భాగంగా అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇంటిస్థలాలను కేటాయిస్తుంది ప్రభుత్వం. కానీ నంద్యాల మండలం చాబోలు గ్రామంలో కొందురు మహాను భావులు వాటినీ సైతం డబ్బురూపంలోనికీ మార్చుకొనే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆ గ్రామంలో పుకార్లు..షికార్లు.. చేస్తున్నాయీ..**

## మేము నిరుపేదలమే మాకు న్యాయం చేయండి.. జిల్లా కలెక్టర్ గారు..

**చాబోలు గ్రామ మహిళలు..**

మేము నిరుపేదలమే మాకు న్యాయం చేయండి అంటూ చాబోలు గ్రామ ఎస్సీ సామాజిక వర్గ మహిళలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.దాదాపు 6 సంవత్సరాల నుండి ఇంటి స్థలాలకోసం వేచి చూస్తున్నామని ఎన్నోసార్లు నిరసన దీక్షనలు చేపట్టామని ఇప్పటికైనా కనికరించి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా తమకు న్యాయం చేసి నివాస ఇంటి స్థలాల ను తమకు కేటాయించాలని తాము నిరుపేదలమని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కు అర్జీని అందజేశారు.అందుకు సంబంధించి నంద్యాల తహసిల్దార్ని సంప్రదించండని సమస్యను పరిష్కరించేలా చూస్తారని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా తాసిల్దార్ కార్యాలయంకు సిఫార్సు చేశారు.అనంతరం మహిళలు నంద్యాల తాసిల్దార్ కార్యాలయం చేరుకొని తాసిల్దార్ శ్రీనివాసులు కు తమ సమస్యను వివరించారు.అందుకు తాసిల్దార్ శ్రీనివాసులు సానుకూలంగా స్పందిస్తూ వారికి న్యాయం చేస్తామని తెలియజేశారు.

### వివరాల్లోకి వెళ్లితే..

గతంలో చాబోలు గ్రామంలో ఇందిరమ్మ కాలనీ పేరుతో నిరుపేదలకు ఇంటి స్థలాలను అందించే ఆలోచనతో ప్లాట్లు వేయడం జరిగిందని, వాటిని అర్హులైన నిరుపేదలందరికీ ఇవ్వాలని నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.కానీ ఆ ప్లాట్లను ఎస్సీ సామాజిక వర్గమైన మాల,మాదిగలకు మాత్రమే చెందాలని గతంలో మాల మహానాడు తరపున పోరాటం చేశారు.అదేవిధంగా అందుకు సంబంధించి కోర్టును ఆశ్రయించారు.కానీ గౌరవ న్యాయస్థానం దానిని వ్యతిరేకిస్తూ కేసును కొట్టివేసి ఇంటిస్థలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చెందాలని నాడు గౌరవ న్యాయస్థానం తీర్పునిచ్చింది.గౌరవ న్యాయస్థానానికి మరొకసారి



దానిని సవాల్ చేస్తూ ఎస్సీ సామాజిక వర్గానికే కేటాయించాలని న్యాయస్థానానికి కోరారు మాల మహానాడు.అందుకు సంబంధించి మరో మారు ప్రయత్నం చేశారు.కానీ మరోసారి ఆ అంశాన్ని గడచిన మూడు నెలల క్రితం న్యాయస్థానం కొట్టి వేసిందని,దానితో అర్హులైన ప్రతి నిరుపేదకు ఆ ఇంటి స్థలాల పంపిణీ కి లైన్ క్లియర్ అయినట్టు సమాచారం.ఇక ఇదే అదనుగా కొంతమంది స్థానిక నాయకులు ఒకటిగా మాట్లాడుకుని ప్లాటుకు లక్ష రూపాయలకు విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అపోహాలు గుప్పు మంటున్నాయి.ఈ నేపథ్యంలో నిజం గడప దాటేలోపే.. అబద్ధం అర్థ రాజ్యాన్ని చుట్టి వస్తుందన్నది జగమెరిగిన సత్యంలా.ఇదే అంశానికి సంబంధించి నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులను ఈ విషయంపై చాబోలు గ్రామంలో ప్రభుత్వ ఇంటి స్థలాకు సంబంధించిన అపోహలపై వివరణ కోరగా



అందుకు నంద్యాల తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి అపోహాలు ఎవరూ నమ్మాల్సిన పనిలేదని ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎలాంటి సమాచారం,సూచనలు రాలేదని కాబట్టి ఇలాంటి అపోహాలను నమ్మాల్సిన పరిస్థితి లేదని అందుకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని అదేవిధంగా ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే వాటిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు.

కాబట్టి ఇలాంటి విషయాలలో ఆ గ్రామ ప్రజల అపోహాలను పటాపంచలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కాబట్టి ప్రభుత్వ పాలకులు, జిల్లా స్థాయి అధికారులతో పాటు అందుకు సంబంధించిన ఆయా శాఖలకు చెందిన తహసిల్దార్ లాంటి వారు వెంటనే ఆ గ్రామ ప్రజల మనుసులో మెదులుతున్న ఇలాంటి అపోహాలను వెంటనే పోగొట్టే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





---

## జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు పబ్బతి తన్మయి ఎంపిక




**నంద్యాల జూన్ 30( రిపబ్లిక్ న్యూస్) :** విజయవాడలోని మున్సిపల్ స్టేడియంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని పబ్బతి తన్మయి శ్రేయ రజత పతకాన్ని సాధించింది. జూలై నెలలో 5,6 ,7 తేదీలలో మహారాష్ట్రలో నాసిక్ నందు జరిగే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో తన్మయి శ్రేయ పాల్గొంటుంది .ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు తన్మయిశ్రియకు అభినందనలు తెలిపారు.

## ఏపిజేయు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తాం

- ఏపిజెయు జిల్లా కమిటీ అధ్యక్షుడు నందవరం శ్రీనివాసులు.
- నంద్యాల జిల్లా కేంద్రంలో ఏపిజెయు నూతన సభ్యత్వం నమోదు కార్యక్రమం.
- జిల్లాలో అందరిని కలుపుకొని జర్నలిస్టుల హక్కుల పోరాటం చేస్తాం



**నంద్యాల జూన్ 30( రిపబ్లిక్ న్యూస్) :**నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ను బలోపేతం చేస్తామని యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం నాడు జిల్లా కేంద్రంలో ఎపిజేయు యూనియన్ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని కొందరి పాత్రికేయులకు ఏపిజేయు యూనియన్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షుడు నందవరం శ్రీనివాసులు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో ఎపిజెయు యూనియన్ నూతన సభ్యత్వాలను నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జిల్లా కమిటీ అందరినీ కలుపుకొని జర్నలిస్టుల సంక్షేమానికి, హక్కుల కోసం పోరాటం చేస్తామని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా జిల్లా కమిటీ నాయకులు అందరం సమిష్టిగా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు సిఎం నాగేంద్ర, నరసింహ మూర్తి, నాగేశ్వర రెడ్డి, అబ్దుల్ మజీద్,రామారావు, శివ శంకర్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి.

**.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల..జూన్..30 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రజా సమస్యలను నాణ్యతతో మెరుగైన రీతిలో పరిష్కరించేలా బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పి జి ఆర్ ఎస్ దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా నిర్ణీత కాల పరిమితి లోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ ను కూడా వారికి అర్థమయ్యే రీతిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా అర్జీలను పరిష్కరించాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక వచ్చే దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్, ర్యాంపు ఏర్పాటు చేయాలని డిఆర్ఓ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు జరిపే ఉత్తర, ప్రత్యుత్తరాలు కేవలం ఈ ఆఫీస్ ద్వారానే పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పి4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్) సర్వేలో భాగంగా జిల్లాలో బంగారు కుటుంబాలకు చేయూతను ఇచ్చేందుకు మార్గదర్శులుగా నమోదయ్యే వారికి పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో



గుర్తించిన 42వేల మంది బంగారు కుటుంబాలు, 2800 చెంచు కుటుంబాలు ఉన్నాయని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు కూడా స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా నమోదై బంగారు కుటుంబాలకు చేయూతను అందజేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో అన్ని పాఠశాలలు, కళాశాలలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని గిరిజన, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా బీసీ సంక్షేమ వసతి గృహాల్లో బాత్రూమ్స్, మరుగుదొడ్లు నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా స్పెషల్ ఆఫీసర్లు నిత్యం వసతి గృహాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. జూలై 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సందర్భంగా అందుకు తగిన మొత్తాన్ని బ్యాంకుల నుండి ఉపసంహారణ చేసుకొని పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

1. అవుకు మండలం మంగంపేట తాండకు చెందిన తిరుపతి నాయక్... తన కుమార్తె కె.భారతి పాణ్యం గవర్నమెంట్ ఎస్టి హాస్టల్ హై స్కూల్లో 4వ తరగతి వరకు చదువుకుదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో తిరుపతి జిల్లాలో సూళ్లరు పేటలో సీటు వచ్చిందని తెలిపి ఉన్నారు.. తర్వాత ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. దయతో నా కూతురికి గురుకులం హాస్టల్లో సీటు ఇప్పించగలరని కలెక్టరుకు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2.బేతంచర్ల మండలం గోరుమానుకొండ గ్రామం వాస్తవ్యుడు కె.బాలయ్య.. సర్వేనెంబర్ నందు 714-4లో 2.04 ఎకరాల విస్తీర్ణం 1964 రిజిస్టర్ అయినది. దయతో పైన తెలిపిన సర్వే నంబర్లు ఆన్లైన్లో నమోదు చేయగలరని దరఖాస్తును సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 284 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2014లో తెరిచిన జనధన్ ఖాతాల రీ-కెవైసి తప్పనిసరి.

**జిల్లాలో జూలై 1 నుండి సెప్టెంబరు 30 వరకు గ్రామ స్థాయి జమ సురక్ష కార్యక్రమం పటిష్టంగా నిర్వహించాలి**

**కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన అవసరం. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల..జూన్..30 (రిపబ్లిక్ న్యూస్)**

జులై 1వ తేది నుండి సెప్టెంబరు 30వ తేది వరకు గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం గ్రామస్థాయి జన సురక్ష, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం ద్వారా జూలై 1వ తేది నుండి సెప్టెంబరు 30వ తేది వరకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని డిఆర్డిఏ, డిఎల్డిఓ,




డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన క్రింద వయోపరిమితి 18 నుండి 70 సంవత్సరాల లోపు వారు వార్షిక ప్రీమియం రూ.20/- చెల్లించాలన్నారు. ఇందుకు ప్రమాద బీమాగా రెండు లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద 18 నుండి 50 సంవత్సరాల లోపు వారు వార్షిక ప్రీమియం రూ.436 చెల్లిస్తే వారికి కూడా రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే అటల్ పెన్షన్ యోజన లో భాగంగా నెల నెల కొంత సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేసుకున్న ఎడల 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ రూపంలో ఖాతాదారునికి అందజేయడం జరుగుతుందన్నారు. 2014 సం.లో బ్యాంకులలో తెరిచిన జనధన్ ఖాతాలకు సంబంధించి 2026 జూన్ 30తేదిలోగా రీ-కెవైసి చేయించుకునేలా ఖాతాదారులకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు ఆధార్ కార్డు, ప్రస్తుత ఫోటో అందజేయాలన్నారు. అదే విధంగా డిజిటల్ లావాదేవీల పైన కూడా ఖాతాదారులకు సరైన అవగాహన కల్పించాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా డిజిటల్ ఆర్థిక లావాదేవీలపై కూడా గ్రామీణ ప్రజలకు కూడా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సర్వేలతో మేమందరం ఆర్థికంగా నష్టపోయాం

## రీ సర్వేలో భూములను జాయింట్ ల్యాండ్ గా నమోదు
## రెవిన్యూ అధికారులు ప్రభుత్వ పథకాలు అందకుండా చేశారు రైతుల ఆవేదన
## పట్టాదారు పాస్ బుక్ లలో ఎంత ఉంటే అంత విభజన చేసి ఇవ్వాలని డిమాండ్



**అనంతపురం ప్రతినిధి, కలెక్టరేట్ జూన్ 30 ( రిపబ్లిక్ న్యూస్ )**

గతంలో రైతుల సమక్షంలో వారి ఆమోదంతోనే రీ సర్వే చేసేందుకు రెవెన్యూ అధికారులు ప్రాధాన్యం ఇచ్చారు. భూముల విస్తీర్ణం తగ్గిందని, హద్దులు మార్చేశారని, హక్కు పత్రాల్లో తప్పులు దొర్లాయని పై అధికారులకు రైతులు పెద్దసంఖ్యలో వినతులు విన్నవించుకున్నారు. అయితే సర్వే చేసే సమయంలో తమకు నోటీసులు అందించి సర్వే చేయాలని వారు కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆ గ్రామంలోని పలువురు రీ సర్వేలో తమ భూములను జాయింట్ ల్యాండ్ గా నమోదు చేశారని కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పెద్దవడుగూరు మండలంలో ఇరుపాపురం గ్రామ పొలం సర్వేనెంబర్ 1లో 97.97 ఎకరాల భూమి 63 మందికి జాయింట్ మీద ఉన్నది. భూ సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ ను డిమాండ్ చేశారు. 63 మంది కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి కొంత భూమిని ఇచ్చి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం వైసిపి హయాంలో గ్రామాల్లో భూ సర్వేల పేరిట రైతుల భూములను రీ సర్వే చేసింది. అందులో భాగంగానే ఇరుపాపురం గ్రామానికి చెందిన 63 మంది కుటుంబాలకు సర్వే నెంబర్ 1 లో 97.97 ఎకరాల భూమి, ఎల్ పి నెంబర్ 747. రైతుల భూమి మొత్తం రీ సర్వేలో జాయింట్ ల్యాండ్ గా నమోదు చేశారని తెలిపారు. ఎవరి భూమి వారికి కొలతలు ప్రకారం సర్వే చేసి అధికారులు ఇవ్వాలి. ఎవరి పట్టాదారు పాస్ బుక్ లలో ఎంత ఉంటే అంత విభజన చేసి ఇవ్వాలనే వారు డిమాండ్ చేశారు. 1 బి, అడంగల్ లలో జాయింట్ ల్యాండ్ గా నమోదు చేయడం వల్ల రైతులకు అందే ప్రభుత్వ పథకాలు ఆగిపోయాయన్నారు. దీంతో ఆ రైతులు ప్రతి సంవత్సరం బ్యాంకులలో రెన్యువల్ చేయాల్సి ఉంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల జాయింట్ ల్యాండ్ గా నమోదు చేయడం వల్ల తమకు బ్యాంకులలో ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్ పుట్ సబ్సిడీ, క్రాప్ లోన్, తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలు ఆగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 97.97 ఎకరాలలో చెక్ బంద్ ప్రకారం ఎవరి భూమిలో వారు సాగులో ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు రీ సర్వేలో జాయింట్ ల్యాండ్ గా కంప్యూటర్ 1 బి , అడంగల్ లలో నమోదు చేసి తమకు ప్రభుత్వ పథకాలు అందకుండా చేశారని మండిపడ్డారు. పట్టాదార్ పాస్ బుక్ లు ఉన్నా కంప్యూటర్ లో తమ పేర్లను హోల్డ్ చేశారని వాటిని తొలగించి ఎవరి పట్టాదార్ పాస్ బుక్ లో ఎంత ఉంటే అంత చెక్ బంద్ ప్రకారం రెవిన్యూ అధికారులు సర్వే చేసి తమ భూములు తమకు అప్పజెప్పాలని సోమవారం అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామంలోని పలువురు కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అక్రమాలకు తావు లేకుండా సర్వే నిర్వహించి గ్రామ రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలని వారు కోరారు. రెవిన్యూ అధికారులు భూ సమస్యలను సరిదిద్ది భూములకు వేసులుబాటును కల్పించి డిజిటల్ పట్టాదారు పాసుబుక్ లను రైతులకు డిజిటల్ పత్రాలను అందజేసి వెబ్ ల్యాండ్ లలో రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేసి వివాదాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఎవరి భూములు వారికి వెబ్ ల్యాండ్ లలో నమోదు చేసి తమకు న్యాయం చేయాలన్నారు.

### రీ సర్వే చేసినప్పుడు సాగు డిఫరెన్స్ ఉంది

**పెద్దవడుగూరు తహసిల్దార్ వివరణ :-**

ప్రభుత్వ భూమికి గతంలో పట్టాలిచ్చాం. రెండెకరాల భూమి ఇచ్చాము అనుకోండి వాళ్లు ఎకరా భూమిలోనే సాగులో ఉన్నారు. కొంతమంది రెండు ఎకరాల భూమి బదులు రెండు ఎకరాల కంటే ఎక్కువ భూమిలో సాగులో ఉన్నారు. రీ సర్వే చేసినప్పుడు సాగు డిఫరెన్స్ వచ్చిందన్నారు. నిబంధనల ప్రకారం సాగులో ఎంత భూమిలో ఉంటే అంత చేస్తామన్నారు. వాటికి రైతులు ఒప్పుకోరున్నారు. ప్రభుత్వాన్ని బంధనాల ప్రకారం రెండెకరాల భూమి ఉండి ఒక ఎకరా సాగులో ఉంటే ఆ ఎకరాకు మాత్రమే భూ రికార్డులను చేస్తామన్నారు. సాగు చేయని వాటికి భూమి సరి హద్దులను ఎలా నిర్ణయిస్తామన్నారు. రెండెకరాలకు హద్దులను ఎలా చూపించాలి. ఇది తక్కువ సాగులో ఉన్న వారి సమస్య అన్నారు. రెండు ఎకరాల కంటే ఎక్కువ భూమిని సాగులో ఉన్న వాటికి రెండు ఎకరాల భూమి కాదని నేను ఎక్కువ భూమికి ఎలా హద్దులు చూపించాలన్నారు. ఇది ఎక్కువ సాగులో ఉన్న భూమి గల వారి సమస్య అన్నారు.

అందుకని జాయింట్ లో పెట్టమన్నారు. అందుకనే సర్వే ని పంపిస్తామని చెప్పామన్నారు. అందుకు రైతులు ఒప్పుకున్నారని తెలిపారు. ఎవరు ఇంత పొజిషన్ లో ఉన్నారు ఏంటి అనేది. టెక్నికల్ ఇష్యూ ఉందన్నారు. త్వరలోనే సర్వే చేస్తామని హామీ ఇచ్చారు.



## 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి

# రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగవంతంగా పూర్తి చేయాలి

**ఉపాధి హామీ పథకం కింద పనులను ఎక్కువగా చేపట్టాలి -వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ( రిపబ్లిక్ న్యూస్ )**

65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సాయంత్రం సివిల్ సప్లయిస్, ఉపాధి హామీ పథకం పనులు, జి.ఎస్.డబ్ల్యు,ఎస్, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిఎస్డిటిలు, ఇతర మండల స్థాయి అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగంగా పూర్తి చేయాలని, ఇప్పటివరకు 51 శాతానికి పైగా రేషన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, వందశాతం రేషన్ పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రేషన్ పంపిణీలో సెట్టూరు మండలం వెనుకబడి ఉందని, వెంటనే పురోగతి చూపించాలన్నారు. ఏపీ సేవా



సర్వీసులకు సంబంధించి రేషన్ కార్డులలో మెంబర్ డిలేషన్, కొత్త రేషన్ కార్డులు మంజూరు, రేషన్ కార్డులలో చిరునామా మార్పు, డిజిటల్ సైన్, ఈకేవైసీ, తల్లికి వందనంలో జాయింట్ ఎల్పీఎంలు, చిల్డ్రన్ విథౌట్ బర్త్ సర్టిఫికెట్, సచివాలయం సేవల్లో చలాన్ల జనరేట్ పెండింగ్, ఆధార్ అప్డేట్, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు,ఎస్ అంశాలకు సంబంధించి ఎన్పీసీఐ లింక్, స్కూల్ చిల్డ్రన్ మదర్ ఎన్పిసిఐ యాక్టివేట్, సిటిజన్ ఈకేవైసీ, తదితర అంశాలలో పెండింగ్ పూర్తి చేసి పురోగతి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనులను ఎక్కువగా చేపట్టాలని, లేబర్ బడ్జెట్ లో పురోగతి తీసుకురావాలని, ఫారంపాండ్స్, వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్స్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికే మంజూరైన సిసి రోడ్స్, బీటీ రోడ్స్, సిసి డ్రైన్స్, పశువుల తోట్టెలు, తదితర పనులకు సంబంధించి పెండింగ్ లేకుండా కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. డ్రైలాండ్ హార్టికల్చర్ కు సంబంధించిన మంజూరులు తీసుకోవాలన్నారు. లేబర్ బడ్జెట్, లేబర్ టర్న్ అవుట్, వేజ్ సీకర్స్ రిపోర్ట్, ఫారంపాండ్స్ మంజూరు, పల్లె పుష్కరిణి - అమృత్ సరోవర్ పనులు, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, తదితర పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జల్ సంజయ్ జన్ భాగీదరిపై ఎంపీడీవోలు ప్రత్యేక డ్రైవ్ చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి శైలజ, డ్వామా ఎపిడి సుధాకర్, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా డెంగీ నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.ఐ. ఏ.ఎస్.,

**అనంతపురం హెల్త్, జూన్ 30 ( రిపబ్లిక్ న్యూస్ )**



ప్రజలు డెంగి బారిన పడకుండా చూడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.ఐ ఏ ఎస్., పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవిన్యూ భవన్ నందు జిల్లా రెవెన్యూ అధికారి మాలోల,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలసి జాతీయ డెంగీ మాసోత్సవాలు బ్యానర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 31 వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం ఆధ్వర్యంలో జాతీయ డెంగీ మాసోత్సవాలలో బాగంగా జిల్లా వ్యాప్తంగా డెంగీ నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి డెంగీ వ్యాధి ఏ విధంగా సోకుతుంది, దాని లక్షణాలు ఎలా ఉంటాయి, దోమలు పెరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, దోమలు పుట్టకుండా నివారణ, ఇంటి పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వ్యాప్తంగా చెంద కుండ నిర్మూలనకు ఎలాంటి చర్యలు చేపట్టాలని, ఇంటి చుట్టుపక్కల నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించాలని వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు,పిల్లలు, పెద్దలు జ్వరాల బారిన పడకుండా దోమతెరలు వినియోగించుకోవాలని, నిత్యం జ్వరం వస్తుంటే రక్త పరీక్షలు చేయించుకోవాలని డెంగీ నిర్ధారణ అయితే వెంటనే డాక్టర్లు ను సంప్రదించాలన్న అవగాహన కల్పించని వైద్య ఆరోగ్య అధికారుల ను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ డెంగీ మాసోత్సవాలు బ్యానర్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేషెంట్ యేసు ను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)** వత్సవాయి మండలానికి చెందిన పోలంపల్లి గ్రామ నివాసి యేసు జాన్ అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ గొల్లపూడి ఆంధ్ర హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆయన్ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య యేసు జాన్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ధైర్యం చెబుతూ, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పథకాల్లో భాగంగా అవసరమైన మద్దతు అందజేస్తామని తెలిపారు. ఇప్పటికి ఎల్ఓసి ద్వారా 1,00,000 (లక్ష రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశామని తెలిపారు.

## మహా టీవీ కేంద్ర కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ పాత్రికేయులు హైదరాబాదులో మహా టీవీ ప్రధాన కార్యాలయంపై శనివారం జరిగిన దాడిని నిరసిస్తూ జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు, అనంతరం ఎమ్మార్వో కి, సీఐ కి వినతి పత్రం అందజేశారు.

## రాష్ట్రంలో ఎనిమిది యూనివర్సిటీలలో ఇప్పటికే

# ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్‌లే ?

**డిగ్రీలో డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలి ? -ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి**

**అనంతపురం ఎడ్యుకేషన్ జూన్ 30 ( రిపబ్లిక్ న్యూస్ )**

నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయి స్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రారంభం కాలేదని మండిపడ్డారు. ఇంటర్ ఎగ్జామ్స్ పూర్తయి డిగ్రీ చేరాలని విద్యార్థులు ఆశతో ఉన్నప్పటికీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఉన్నత విద్యా మండలిలో ఇద్దరి మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల విద్యార్థి జీవితాలు నష్టపోతున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధు మూర్తి ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల అడ్మిషన్లు నిలిచిపోవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది యూనివర్సిటీలకు నేటికి ఇన్చార్జి పరిపాలనే కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ తమ పార్టీలో ఉన్నటువంటి నాయకులకు నామినేటెడ్ , డైరెక్టర్లు, చైర్మన్ ల పదవులు వస్తున్నాయి కానీ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తును తీర్చిదిద్దేటువంటి యూనివర్సిటీలకు వైస్ ఛాన్స్ లర్ నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిందన్నారు. చాలా విశ్వవిద్యాలయాల్లో విసీల మొదలుకొని అనేక కీలక స్థానాలలో ఇన్ ఛార్జ్ లే కొనసాగడం వల్ల పాలనపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఇన్ ఛార్జ్ లు, విసీలు



నియమించిన తర్వాత ఆరు నెలల్లో రెగ్యులర్ విసిలను నియమించాలి, కానీ ఉన్నత విద్యలో ఇద్దరి మధ్య జరుగుతున్న వార్ వల్ల నేటికీ వైస్ ఛాన్స్ లర్ల నియమించడంలో వెనకడుగుగేస్తున్నారని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యాశాఖ పైన దృష్టి పెట్టి ఉన్నత విద్యాశాఖలో జరుగుతున్న వార్ తక్షణమే ఆపి డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఉన్నత విద్యలో ఏ కోర్సులు ఉండాలా లేదా అన్న నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నత విద్యా మండలి సంస్థపై ఉంటుందన్నారు,కానీ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ , కమిషనర్ వీరిద్దరూ అధికారులు డైరెక్టుగా విద్యాసంస్థలకు వెళ్లి విద్యార్థులను ఎంక్వయిరీ చేశారు. డిగ్రీ విద్యా సంవత్సరం ఈరోజు ప్రారంభమైతే ఎవరిని మీరు ఎంక్వయిరీ చేశారని ప్రశ్నించారు. ఇంకా హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఎందుకని పేర్కొన్నారు..ఇద్దరు వ్యక్తులకు ఒకరంటే మరొకరికి సరిపోకపోవడం వల్ల ఉన్నత విద్యలో చాలా సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డిగ్రీలో డబ్బులు మేజర్ విధానం విద్యార్థులు తమకు ఇష్టమైనటువంటి కోర్స్ వైపు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు కేవలం సింగిల్ మేజర్ విధానాన్ని ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాలలో సర్వేలు చేసినప్పటికీ మెజారిటీ అభిప్రాయం డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు కానీ ఉన్నత విద్యలో కొంతమంది అవగాహన లోపం వలన సింగిల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారని తక్షణమే విద్యార్థులకు లాభం చేకూరేటువంటి డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ అడ్మిషన్లను తక్షణమే ప్రారంభించాలని పేర్కొన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సహాయ కార్యదర్శి చందు, పవన్, విజయ్, చిన్న, కార్తీక్,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాశమైలారం పరిశ్రమలో మృతులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్** పాశమైలారం పరిశ్రమలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని విమర్శించారు. కేమికల్ పరిశ్రమల్లో తనిఖీలు చేయాలని సీపీఎం ఆందోళన నిర్వహించిన పట్టించుకోలేదని చెప్పారు

## పాశమైలారం పరిశ్రమలో జరిగిన పేలుడు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్** పటాన్చెరువు నియోజకవర్గంపాశమైలారం సీగాచి పరిశ్రమలో జరిగిన ఘోర పేలుడు స్థలాన్ని కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. గాయపడిన కార్మికులను ఆస్పత్రులకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. స్పాట్ లోనే ఐదు మంది మృతిచెందగా, మరిన్ని మృతదేహాలు బయపడే అవకాశం ఉన్నట్లు సమాచారం

## కంగ్టి పర్యావరణాన్ని పరిరక్షించాలి

### - వైద్యాధికారి డాక్టర్ నారాయణరావు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోపర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కంట్టి ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ నారాయణరావు అన్నారు.కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించే చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణికి 48 ఫిర్యాదులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మొత్తం 48 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. హౌసింగ్ 8, ఆర్సీవో 3, ఎంప్లాయిమెంట్ 3, ఎంపీడీవో ఒకటి, మున్సిపాలిటీ ఏడు, రెవెన్యూ 23, డిఆర్డిఓ 3 ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు.



## పాశమైలారంలో ఘటన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన సంగారెడ్డి జిల్లా ఐజి సత్యనారాయణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్**పాశమైలారంలో రియాక్టర్ పేలుడు ఘటనలో ఇప్పటివరకు 12 మంది చనిపోయినట్లు ఐజీ సత్యనారాయణ తెలిపారు. అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఘటన స్థలంలో 6 మృతదేహాలు లభించాయన్నారు. చందానగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు కార్మికుల మృతి చెందారని తెలిపారు. మొత్తము 12 మంది మృతి చెందగా ఇప్పటివరకు 20 మంది కార్మికులు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారని, వారిలో ముగ్గురు పరిస్థితి విషయంగా విషమంగా ఉందని పేర్కొన్నారు.

# ప్రతి క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం..

**సిగాచి పరిశ్రమలో ప్రమాద ఘటన బాధాకరం**
**ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు..**
**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ...**
**గాయపడ్డ ప్రతి వ్యక్తికి మెరుగైన వైద్యం అందిస్తాం -మంత్రి దామోదర రాజనర్సింహ**
**ప్రభుత్వం తరపున ఆదుకుంటాం..**
**నీలం మధు ముదిరాజ్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా లోపటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సంభవించిన ప్రమాదం బాధాకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం మంత్రులు దామోదర రాజ నరసింహ, వివేక్ వెంకటస్వామి, జిల్లా అధికారుల



వెంట ప్రమాద స్థలాన్ని పరిశీలించడంతో పాటు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదం సంభవించిన వెంటనే అప్రమత్తం అయిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారని వివరించారు. గాయపడిన 26 మందికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అవసరమైతే మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలకు తరలించే విధంగా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదం దురదృష్టకరమని, ప్రమాద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాఅధికారులు,పటాన్చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## పటాన్ చెరువు పాశ మైలారంలోని మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

### : ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే ఏ పాల్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్**దసంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీలోపాశ మైలారంలోని ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలి మరణించిన కార్మికుల కుటుంబాలను యాజమాన్యం ఆదుకోవాలని ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేఏ పాల్ డిమాండ్ చేశారు. పాశమైలారంలోని పరిశ్రమను సోమవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలో మాజీ మంత్రి హరీష్ రావు రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. మృతుల కుటుంబాలకు యాజమాన్యం న్యాయం చేయకుంటే తాను కోర్టుకు వెళ్తారని చెప్పారు.

## జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

### ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా నిధుల విడుదల

**విజయవాడ,జూన్30రిపబ్లిక్ న్యూస్:**
రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ.91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం తెలిసిందే. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. తాజాగా ప్రకటించిన ఈ నజరానాతో క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

## మాజీ మంత్రిని కలిసిన మాజీ చెర్మెన్ వై.నరోత్తం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్**
హైదరాబాద్ లోని మాజీ మంత్రి హరీష్ రావు గృహంలో,ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై. నరోత్తం పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి టి. హరిశ్ రావు ని సోమవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, యం. జైపాల్, మల్లేశం, లు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### -డాక్టర్ జూవేరియా బేగం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై01రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ది మండలంలోని సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ జూవేరియా బేగం మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వస్తె ముందుగానే ఆశ వర్కర్లకు చెప్పాలని అన్నారు. తద్వారా ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు. ఆసుపత్రిలొ సీజనల్ వ్యాధుల కొరకు మందులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ధనిక రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్న ఘనత బిఆర్ఎస్‌ది

### - ఇందిరమ్మ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వం.

### - రాయపర్తి లో 14.17 కోట్ల గోదామ్ కు శంకుస్థాపన.. -రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి/ జూన్30రిపబ్లిక్ న్యూస్:**
ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ%లో కేసీఆర్ దోచుకొని దాచుకున్నారనీ జిల్లా ఇంచార్జీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో 14.17 కోట్ల రూపాయలతో నిర్మించిన 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం పనులను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సతేశారదా దేవి,వరంగల్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. దేశంలో ఎక్కడలేని ఇందిరమ్మ విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు మితీలు కట్టుకుంటూ, మరోవైపు సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని



అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పేద కుటుంబం సన్న బియ్యంతో భోజనం చేయాలనే ఉద్యేషంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ మహిళల సౌకర్యం కోసం ఉచిత బస్సు పథకం ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో వడ్డీలేని రుణాలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమా%శీ%డ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, నంగునూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.